స్థాపకము 1925 నత్రిరుగు A— 9

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

101313

సంపుటి: 14 సంచిక: 13 : : హైదరాబాద్, శుక్రవారం 13-1-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

జహీరాబాద్ తాలూకాలో పంచాయత్ ఎన్నికలు

జహీరాబాద్, జనవరి 12: వాస్నాబాద్ పంచాయత్‌కు ముగ్గురు కమ్యూనిస్టులు ఎన్నికయినారు. జనవరి 9వ జరిగిన ఈ గ్రామ పంచాయత్ ఎన్నికలలో కాంగ్రెసు బలపరచిన ఒక అభ్యర్థి ఓటమి చెందాడు. మొత్తము స్థానాలు నాలుగు.

జహీరాబాద్ తాలూకాలో 15 గ్రామాల పంచాయత్ ఎన్నికలు జరుగుతున్నవి. ఐదు పంచాయత్ లందు కమ్యూనిస్టులు పోటీ చేస్తున్నారు. మూడు పంచాయత్ లందు ఏ పార్టీకి చెందని అభ్యర్థుల బలపరుస్తున్నారు.

జాతీయాభివృద్ధి మండలి సమావేశం

కొత్తఢిల్లీ, జనవరి 12: వచ్చేవారం శుక్ర, శనివారాల్లో సమావేశమయ్యే జాతీయాభివృద్ధి మండలి మూడవ ప్రణాళిక డ్రాఫ్టును పరిశీలించి ఆమోద ముద్రను వేయగలదని భావింపబడుచున్నది.

మూడవ ప్రణాళికలో వివిధ పద్దుల క్రింద కేంద్రము మరియు రాష్ట్రాల వాటాలలో కొన్ని మార్పులు జరుగగలవు. ఐతే ఈవరింపులవల్ల ప్రణాళిక ప్రమాణములో అట్టే పెద్ద మార్పేమి రాబోదు. రాష్ట్రాలకై ప్రణాళికలలో మొత్తము మీద రు. 150 కోట్ల మేరకు హెచ్చింపు సంభవముకాగలదని రాష్ట్రప్రభుత్వాలు ఈ మేరకు అదనంగా ధనాన్ని సేకరించవ సంసిద్ధతను ప్రకటించారు. రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు ప్లానింగ్ కమిషన్‌ను ఈవరకే ఈ అంశాన్ని తెలియ చేశారు.

కాంగో అంతర్యుద్ధం తీవ్రతరమయ్యే ప్రమాదం

కొలంబో ప్రణాళికక్రింద అన్యోన్య సహాయాభివృద్ధి

సభ్యదేశాలకు భారతదేశంచే విరివిగా సహాయం

న్యూఢిల్లీ, జన 12

కొలంబో ప్రణాళిక క్రింద అన్యోన్య ఆర్థికాభివృద్ధి నిమిత్తం దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాలు పరస్పర సహాయం చేసుకోవడం బాగా అభివృద్ధి అయినట్లు సంప్రతింపుల సంఘం జారీచేసిన 1959 60వ సంవత్సరపు 9వ వార్షిక నివేదికను బట్టి తెలుస్తున్నది.

సాంకేతిక సహాయ కార్యక్రమము క్రింద సాంకేతిక శిక్షణ నిమిత్తము 1959-60లో 4268 వేతనాలు మొదలయినవి మంజూరు కాగా, అందులో 809 వేతనాలను దక్షిణ ఆగ్నేయ ఆసియా ప్రాంతంలోనిసభ్యదేశాలే మంజూరుచేశాయి. ఇదేకాలంలో కొలంబో ప్రణాళిక క్రింద సమకూర్చబడిన కొత్తనిపుణుల సంఖ్య 585. కొలంబో ప్రణాళిక సభ్యదేశాలేమి, సమితికి చెందిన సంస్థలేమి, ఈ ప్రాంతములోని దేశాలకు 1950 నుంచి మొత్తం సుమారు 11,600 మందినిపుణులసేవా సహాయాలను సమకూర్చాయి. 28,000 మంది పైచిల్కు శిక్షణార్థులను తర్ఫీదు చేశారు.

కొలంబో ప్రణాళిక ప్రారంభం అయినవాటి నుంచి సాంకేతిక సహాయం క్రింద మొత్తం 46.4 మిలియను పౌన్లకుపైగా వెచ్చించారు. ఇందులో 1959-60లో వెచ్చించింది. 16.8 మిలియన్ల పైచిల్కు. మొత్తం సాంకేతిక సహాయంలో దాదాపు సగం నిపుణుల సరఫరా కోసమూ, సుమారునాలుగోవంతు శిక్షణ సౌకర్యాలను సమకూర్చడంకోసం, తక్కినది సామగ్రి క్రింద ఖర్చు అయింది.

ప్రణాళిక ప్రారంభం అయింది లగాయతు భారతదేశం మొత్తం 1,440 మంది శిక్షణార్థులకు శిక్షణ సౌకర్యాలను కల్పించింది. కాగా, 1959 జులై 1 నుంచి 1960 జూన్ 30 వరకు భారతదేశంలో 267 మందికి శిక్షణసౌకర్యాలు కల్పించడం జరిగినది.

వివిధ దేశాల నుండి ఈ శిక్షణార్థులు వచ్చారు. నేపాలునుంచి 964మంది సింహళంనుంచి 188 మంది, ఫిలిప్పీన్‌ల నుండి 79 మంది, థాయ్‌లాండునుండి 47 మందిఇండోనీషియానుంచి44మంది బర్మానుంచి 42మంది, పాకిస్తాన్‌నుండి 39 మంది శిక్షణకోసం ఇండియాకు వచ్చారు, కలకత్తాలోని అంతర్జాతీయ గణాంక విద్యాకేంద్రంలో 169 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వబడింది.

సమీక్షా కాలంలో ఇంజనీరింగ్ (57 మంది), అటవీశాస్త్రం (14 మంది), గణాంకశాస్త్రం (23 గురు). సమాజాభివృద్ధి సహకారం (18 మంది). మొదలయిన అనేక సాంకేతిక రంగాలలో అభ్యర్థులకు శిక్షణ సౌకర్యాలు కల్పించబడ్డాయి. పన్నులు, బంగారాదుంపల పెంపకం, రోడ్డు పరిశోధన, తోళ్ళ సాంకేతిక శాస్త్రంలో నిపుణుల సేవా సహాయాలను ఇండియా ఇతర దేశాలకు సమకూర్చింది. సింహళానికి 23 గురు నిపుణులను, సింగపూరుకు నలుగురు నిపుణులనుఇండోనీషియాకు ముగ్గురిని, బర్మాకుఇద్దరిని, పాకిస్తాంకు ఒకరిని పంపడం జరిగింది. భారతదేశం నేపాలుకు ఆర్థికంగాను, సాంకేతికంగాను కూడా సహాయం చేస్తూనేఉంది. 1959-60లో ఇండియా నేపాలుకు చేసిన సహాయం విలువ రూ. 1 కోటి 80 లక్షలు. విద్య, గ్రామాభివృద్ధి ఇరిగేషనులో నిపుణులయిన నూరు మంది నిపుణుల సరఫరాకు అయిన ఖర్చుకూడా ఇందులో చేరి ఉంది. సమీక్షాకాలంలో భారత దేశములో నేపాలు ద్వితీయ ప్రణాళికా పథకాలకు రూ. 18 కోట్ల మేరకు సహాయం చేసింది. తూర్పు కోసి (ఛాత్ర) కాల్వ నిర్మాణానికిగాను ఇచ్చిన రూ.4కోట్లు ఇందులో చేరిఉంది.

1951జూన్‌నుంచిసింహళంకొలంబో ప్రణాళిక క్రింద 65 మంది అభ్యర్థులను ఆరోగ్యం. వ్యవసాయం. ఇంజనీరింగు, రవాణా పరిపాలన. సహకారాభివృద్ధి మొదలయిన రంగాలలో తర్ఫీదుచేసింది. ఇందులో 12 మందికి 1959-60లో శిక్షణ సౌకర్యాలు కల్పించడం జరిగింది.

సమీక్షా కాలంలో ఇండియా నుంచి వెళ్ళిన ఇద్దరు, మలయానుంచి వెళ్ళిన 18గురు, సింగపూర్ వాస్తవ్యులు ఇద్దరు, పాకిస్తాన్ దేశీయుడు ఒకరు మొత్తం 18 మంది విద్యార్థులకు ఇండోనీషియా విద్యార్థి వేతనాలు ఇచ్చింది.

1960 మాసాంతంవరకు పాకిస్తాన్ కొలంబో ప్రణాళిక క్రింద అభ్యర్థులకు శిక్షణనిమిత్తం 105 వేతనాలను మంజూరుచేసింది. ఇదిగాక, పాకిస్తాన్ ఆస్ట్రేలియాకు కొంతసామగ్రిని, సింహళానికి ఒక నిపుణుని పంపింది.

ఫిలిప్పీన్‌లు కూడా కొలంబో ప్రణాళిక క్రింద యితర కార్యక్రమాలక్రింద సభ్యదేశాలకు సహాయాన్ని అందజేసింది. 1960లో సభ్యదేశాలకు చెందిన అభ్యర్థులకు అనేక ఫెలోషిప్పులను మంజూరు చేసింది.

బర్మాకూడా సమీక్షా కాలంలో సభ్యదేశాలకు చెందిన అభ్యర్థులకు సాంకేతిక శిక్షణసౌకర్యాలను కల్పిస్తూ వచ్చింది. (చివర పేజీ చూడుడు)

ప్రయివేటు రంగముతో ఫ్యాక్టరీలకు పెట్టుబడి

విదేశీ సంస్థలకు స్వల్పవాటాలే ప్రత్యేకించబడునని ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జన 12

తృతీయప్రణాళికాకాలంలో ప్రయివేట్ రంగమున నెలకొల్పబడనున్న 4ఎరువులఫ్యాక్టరీలలోను విదేశసంస్థలకుస్వల్పవాటాలు మాత్రమే ప్రత్యేకించబడుతాయని విశ్వసనీయముగా తెలిసింది.

ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో నెలకొల్పబడనున్న యీఫ్యాక్టరీలకై అనుమతి నివ్వవలసిందని భారతీయ పారిశ్రామికవేత్తలు చాలామంది అభ్యర్థించారట అమెరికా, ఇటలీ, పశ్చిమజర్మనీ సంస్థల సహాయంతో భారత పారిశ్రామిక వేత్తలు వీటిని నెలకొల్పుటకు ప్రయత్నిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఫ్యాక్టరీలు స్థాపించబడును. ఈరెంటిని విశాఖపట్టణం, కొత్తగూడెములందు నెలకొల్పాలని యిదివరకే నిశ్చయింపబడింది. కొత్తగూడెమునందు ప్రభుత్వమే ఫ్యాక్టరీని నెలకొల్పుటకు నిశ్చయించియుండెను. అయితే ప్రయివేటు పెట్టుబడిదారులు ముందుకురాగా రాష్ట్రప్రభుత్వం అనుమతి నివ్వ సిద్ధపడింది.

ఉత్తరప్రదేశ్‌లో గోరఖ్‌పూర్ వద్ద ప్రభుత్వరంగంలో మరొకఫ్యాక్టరీ స్థాపించబడును

ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీలను నెలకొల్పుటకు ఎవరికి అనుమతినిచ్చేది వచ్చేవారం తెలియగలదు.

సైనిక శాస్త్రజ్ఞులు అంతరిక్ష పరిశోధనలను ఆరంభించాలి

అంతరిక్షయాన శాస్త్రగోష్ఠిలో శ్రీ కృష్ణమీనన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 12

గురుత్వాకర్షణ క్షేత్రమునకావల వస్తువుల చలన సంబంధ విషయాలను తెలిసికొనుటకై అంతరిక్ష పరిశోధనలు ఆరంభించాలని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న సైనిక శాస్త్రజ్ఞులను కోరారు.

రక్షణమంత్రిత్వ పరిశోధన, అభివృద్ధిసంస్థ: అంతరిక్షయానశాస్త్రము, సాంకేతికశాస్త్రముపై ఏర్పాటుచేసిన గోష్ఠిని ప్రారంభిస్తూ చంద్రుని చేరు విషయమై మన శాస్త్రజ్ఞులు ఆలోచించు అవసరం లేకపోయినా గురుత్వాకర్షణ క్షేత్రమునకావల వస్తువులనమునకు సంబంధించిన వివిధ విషయాల నెదుర్కొనుటకు సంసిద్ధులుగా యుండాలని శ్రీ మీనన్ చెప్పారు.

సైనిక పరిశోధకసంస్థ ప్రాథమిక పరిశోధనలందు అధిక శ్రద్ధవహించాలని, అణుశక్తి లాభదాయక విషయాలకై అభివృద్ధి పరచాలని, రక్షణ సైన్యమును శక్తివంతముచేయు అవసరముకూడా లేకపోలేదని శ్రీ మీనన్ అన్నారు.

అంతకు క్రితము గోష్ఠి ప్రాముఖ్యమును గూర్చి ప్రొఫెసర్ డి. ఎస్. కఠారి ఉపన్యసించారు.

కర్నూలులో పందుల బెడద

లైసెన్సులులేని పందుల వేట

(మా. వి)

కర్నూలు, జ 12

కర్నూలులో పందుల బెడద ఎక్కువైనందున దాదాపు 80 పందులను పురపాలక సిబ్బంది ఊరిలోని లైసెన్సులేని పందులను పట్టుకొన్నారు. వాటి యజమానులతో ప్రతి పందికి 50 నయాపైసాలు ప్రకారం చెల్లించి పందులను తీసుకు వెళ్ళుమన్నారు.

కటాంగా రాష్ట్రంలో తిరుగుబాటు వారలపై విమాన దాడులు

ఈక్వేటర్ రాష్ట్రానికి మొబుటు సైనికుల రవాణా

ఎలిజబత్‌విల్లి, జనవరి 12

కటాంగా ప్రభుత్వం నిన్న ఉదయంనుండి ఉత్తర కటాంగాలోని తిరుగుబాటుదారులపై విమాన దాడుల జరుపుతున్నట్టు నేడు ప్రకటించినది.

ఈ విమానదాడులు తిరుగుబాటు దళాలు కేంద్రీకరించి ఉన్న స్థలాలందు చేయబడుతున్నవని. ముఖ్యంగా నదుల రేవులు రోడ్ల కూడలులందుగల తిరుగుబాటుదారుల నిర్మూలనకు ఉద్దేశింపబడినవని కటాంగా ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడినది. తిరుగుబాటుదారులపై దాడుల జరిపిన విమానం తిరిగి తన స్థావరానికి చేరుకున్నది.

కటాంగా ప్రభుత్వపు మరో విమానం ఉత్తరకటాంగాలోని కాయ్ యీ గ్రామంపై దాడిచేసింది. 600 మంది లుముంబా అనుకూల సైనికులు గలమానొనో పట్టణంపై ఏమైనాదాడుల జరిపినది లేనిది కటాంగా ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడలేదు. లుముంబా అనుకూలసైన్యాల సమితి వర్గాలు నిరాయుధం చేయలేకపోయినందుకు కటాంగా ప్రభుత్వం ఈచర్య తీసుకొనవలసి వచ్చినదని తటస్థ మండలాల ఏర్పాటుచేస్తూ అక్టోబర్ 17న చేసుకోబడిన ఒప్పందం రద్దయినట్టు కటాంగా ప్రభుత్వం భావిస్తున్నదని తెలుపబడినది. అందువల్ల తమప్రాంతాలపై సైనిక స్వాతంత్ర్యాన్ని తాము తీసుకుంటున్నామని పాంబే ప్రభుత్వం ప్రకటించినది.

తిరుగుబాటుదారులు కటాంగా ప్రభుత్వ విమానంలోని ఒక బెల్జియం ఆఫీసరును కాల్చిచంపారని కటాంగా ప్రభుత్వ సైన్యాలు భూమార్గాన గూడా లుముంబా అనుకూల సైనికులతో పోరాడుతున్నాయని తాజాగా తెలుస్తున్నది.

ఈక్వేటర్ రాష్ట్రానికి మొబుటు సైనికులు

ఈక్వేటర్ రాష్ట్రంలో తిరుగుబాటుదారులు అక్కడి ప్రభుత్వంపై దాడికి పూనుకుంటున్నారని అరాష్ట్రప్రభుత్వానికి మద్దతు ఇచ్చేందుకై కల్నల్ మొబుటు సైన్యం రెండు విమానాలలో నేడు లిసాలా పట్టణానికి పంపబడినది. ఈస్టర్ను ప్రావిన్స్‌కు పశ్చిమాన ఈక్వేటరు రాష్ట్రం కలదు. అరాష్ట్రంలో లుముంబా అనుకూలురు అఖిల కాంగో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. కల్నల్ మొబు సైనికులు మొత్తం ఏడు విమానాలలో ఈరాష్ట్రానికి పంపబడినారని మరో వార్త తెలుపుతున్నది.

"కుష్ఠు నివారణ వారోత్సవం"

జనవరి 30నుండి ఫిబ్రవరి 5వరకు

హైదరాబాద్, జనవరి 12

హింద్ కుష్ఠు నివారణ సంఘము, ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యాన 1961 జనవరి 30వ తేదీలగాయతు ఫిబ్రవరి 5వ తేదీవరకు కుష్ఠువ్యాధి నిర్మూలన వారోత్సవాలు జరుపబడతాయి. ఈ సందర్భముగా హింద్ కుష్ఠు నివారణ సంఘమువారు అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో ఒక స్టాల్ తెరిచారు. రాష్ట్రములో కుష్ఠు వ్యాధి నిర్మూలనకు జరుగుతున్న కృషిని గూర్చి తెలుసుకొనదలిచినవారు ఈ స్టాలుకు వెళ్ళి పూర్తి వివరాలు పొందవచ్చును.

హైదరాబాదు, సుల్తాను బజారులోని ఐ. ఎం. ఏ. హాలులో జనవరి 30వ తేదీ సాయంత్రము 4-30 గంటలకు బహిరంగసభజరుగుతుంది. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి, వైద్యశాఖ డైరెక్టరు, హిం. కు ని. సంఘము, ఆంధ్రప్రదేశ్ శాఖ గౌరవకార్యదర్శిచే రేడియోలో ప్రసంగాలు ప్రసారం చేయబడుతాయి.

కమ్యూనిస్టు దేశములో ప్రజల స్వేచ్ఛ

హైద్రాబాదు, జనవరి 12

కమ్యూనిస్టు నియంతృత్వం క్రింద ప్రజలు అనుభవించే సుఖసంతోషాలెట్టివో ప్రభుత్వపైనింగ్ కళాశాల విద్యార్థులనమావేశంలో ప్రసంగిస్తూ సర్ సి.పి. వర్ణించారు.

శ్రీ రామస్వామి అయ్యర్ 1956లో పెకింగ్‌లో అక్టోబర్ క్యాలీని తిలకించారు. ఇరువది లక్షలకు పైగా ఈ క్యాలీలో ప్రజలు పాల్గొన్నారని ఎటూ కదలకుండా తమ నియమిత స్థలాలలో వారు గంటలకొద్దీ నిలబడవలసి వచ్చిందని దీనికి కారణం తాము శిక్షింపబడుతామన్న భయమేనని తెలిపారు.

బెల్జియంకార్మికులసమ్మె

హైదాబాదు హింద్ మజ్దూరు సభచే రు. 1001 విరాళం

హైద్రాబాద్, జన 12

బెల్జియంలో సమ్మె చేయుచున్న కార్మికులకు సానుభూతి పూర్వకంగా అఖిలభారత హింద్ మజ్దూర్ సంఘం రు. 1001 బెల్జియం కార్మిక ఫెడరేషన్‌కు సహాయార్థ విరాళంగా ఇచ్చింది.

నాగ ప్రాంత సలహా సంఘం

ఫిబ్రవరి 15 న ప్రారంభోత్సవానికై అభ్యర్థన

షిల్లాంగ్, జనవరి 12

నాగప్రాంతపు తాత్కాలిక సలహా సంఘానికి ఎన్నుకోబడిన 45 గురు సభ్యులు నాగ ప్రజా సదస్సు కార్యవర్గం నిన్న మాకోక్‌చుంగ్‌లో సమిష్టి సమావేశాన్ని జరిపి ఫిబ్రవరి 15 వ తేదీన ఈ సలహా సంఘానికి కోహిమా లో ప్రారంభోత్సవం చేయవలసినదిగా రాష్ట్ర గవర్నర్‌ను కోరింది.

అస్సాం గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్ రెండువెలలసెలవునుండి తిరిగివచ్చినేడే తమవదవీ బాధ్యతల స్వీకరించారు.

అనుబంధ ఆహారాల ఉత్పత్తి

సమగ్ర వ్యవసాయ పథకాన్ని అమలుజరిపే జిల్లాలలో కృషి

న్యూఢిల్లీ, జనవరి 12

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆలూకు అంతర్ మంత్రిత్వ వ్యవసాయోత్పత్తి మండలి న్యూఢిల్లీలో వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి. శంకర్ అధ్యక్షతన మంగళవారంనాడు సమావేశమై, సాంద్ర వ్యవసాయం ద్వారా ఆహారధాన్యాల అధికోత్పత్తితో పాటు కూరగాయలు, పళ్ళు, చేపలు, కోళ్ళవంటి అనుబంధాహారాల ఉత్పత్తిని పెంచడానికి నిరంతరాయంగా కృషి సాగించాలని సూచించింది.

నిలవ ఉంచినప్పుడు, రవాణా చేయడంలోను, పళ్ళు కూరగాయలు చెడిపోకుండా కాపాడడం కోసం, మేలిరకపు మైనపు లేపనం పద్ధతులను వాడుకలోకి తేవాలనీ, ఈ ప్రక్రియలను ప్రయోగించి చూచే నిమిత్తం ప్రదర్శన కేంద్రాలను నెలకొల్పడానికి సవివరమైన కార్యక్రమాన్ని రూపొందించాలనీ కూడా మండలి సిఫార్సు చేసింది. ఇలాంటి కేంద్రాలను నాగింజలకు నాగపూర్‌లోను, బంగాళా దుంపలకు సిన్లూలోను, ఆపుల్ పళ్ళకు గాను బకటి రెండు కేంద్రాలు హిమాచల్ ప్రదేశ్‌లోను కులూలోయలోను నెలకొల్పాలనీ, నిర్దిష్ట ప్రాంతాలలో అడవి పళ్ళకు కూడా కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ, సిఫార్సు చేయబడింది.

నిలవ ఉంచినప్పుడు, రవాణా చేయడంలోను జామ, టొమాటాలు పెద్దఎత్తున పాడైపోతున్నందున ఈ పళ్ళను నిలవ చేయడానికి స్వల్ప వ్యయంతో కూడిన పద్ధతులను కనిపెట్టే నిమిత్తం పరిశోధనలు సాగించవలసిందిగా, మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక శాస్త్ర పరిశోధనా సంస్థను కోర్డు ఉత్తర్వు చేసింది.

దేశంలో సుగంధ తైలాల పరిశ్రమను ప్రోత్సహించే నిమిత్తం, పరిశోధనా ఫలితాలను సమన్వయపరచి, ఈ తైలాన్ని యిచ్చే మొక్కల సాగుకు వినియోగానికి, నిర్దిష్టమైన సూచనలు చేయవలసిందిగా భారతీయవ్యవసాయ పరిశోధనా మండలి కేంద్ర ఉప సంఘాన్ని కోరడం అవుతుంది.

పిల్లలకు పనికి వచ్చే పాల పదార్థాల ఉత్పత్తిని త్వరితంగా పెంచడం అవసరమనీ, అందుకోసం పాలు ఎక్కువగా లభించే ప్రాంతాలలో తగినన్ని కార్ఖానాలను నెలకొల్పాలనీ, సూచించారు.

వేరుశనగపిండి, ఉప్పుడు బియ్యం పోషక పదార్థాలు కలిసిన గోధుమ పిండి మొదలైన అనుబంధాహారాల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి కేంద్ర ఆహార శాఖ తీసుకోదలచిన చర్యలకు మండలి సంతృప్తిని వెల్లడించింది.

జంటనగరాలలో అసాంఘిక శక్తులు

అదుపులోనికి తేవడానికి ప్రయత్నం

హైద్రాబాదు, జనవరి 12

నగరంలో నెరుగుతున్న అసాంఘిక చర్యల అంతమొందించడానికి ప్రభుత్వానికి తగుపద్ధతులను సూచించుటకై నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ బి. రామ్‌దేవ్ నాయకత్వానపది మంది సభ్యులతో ఒక కమిటి ఏర్పరచబడినది. జంటనగరాలలో పాఠశాలలకు వెళ్ళే విద్యార్థినుల పట్ల రౌడీ ప్రవర్తనను అరికట్టుటకు పోలీసులు తగు చర్య తీసుకుంటూనే ఉన్నారు. నాటుసారా బాధ వ్యాపారాన్ని అరికట్టుటకుగూడా గట్టి చర్యలు తీసుకోబడుతూఉండటం పాఠకులకువిదితమే

భావనగర్ ఎగ్జిబిషన్‌లో ఏర్పరచబడిన ఆంధ్రప్రదేశ్ పవిలియన్‌ను రాష్ట్రముఖ్యమంత్రి పి.డబ్ల్యు.డి. మంత్రి దర్శించారు. వీరిద్దరు క్యూలో ఉండటాన్ని ఈ చిత్రంలో చూడవచ్చును.

హుబ్లీలో ప్రదర్శకులపై పోలీసుకాల్పులు

7 గురికి గాయాలు, 30 మంది అరెస్టు

హుబ్లీ, జనవరి 12

పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ప్రదర్శనల జరుపుతున్న ప్రజలపై నేటి మధ్యాహ్నం పోలీసులు కాల్పుల జరుపడంవల్ల ఏడుగురు గాయపడినారు.

దాదాపు నాల్గువేలప్రజలు పోలీస్ స్టేషన్‌ముందు ప్రదర్శనలజరిపి పోలీస్ వ్యాన్‌ను అటకాయించారని ఈ వ్యాన్‌లో నిన్న అరెస్టు చేయబడిన తొమ్మిది మందివర్తకులు కోర్టుకు తీసుకోబడుతుండిరని తెలుస్తున్నది. డిస్ట్రిక్టు పోలీస్ సూపరింటెండెంట్ ప్రజల చెదరిపోవలసినదిగా కోరగా లాభము కాన్పించనందువల్ల తొలుత లాఠీచార్జీ చేయబడినది ప్రదర్శకులుపోలీసులపై రాళ్ళు రువ్వారు. ఇందువల్ల ముగ్గురు పోలీసు కానిస్టేబుల్స్‌కు గాయాలు తగిలాయట. దానిపై పోలీసులు కాల్పుల జరిపారు. దాదాపు ముప్పది మంది అరెస్టు చేయబడినారు. ఈసంఘటన జరిగిన ప్రదేశంలో పోలీసులందోబస్తు చేయబడినది.

పదిహేను రోజులకొరకు హుబ్లీలో 144 వ సెక్షన్ అమలు పరచబడినది. ధర్వార్ బెల్గాం నుండి రిజర్వు పోలీసు శాంతిస్థాపనకై తెప్పించబడినది. పోలీసులు నేటి కాల్పులలో మొత్తం నాల్గు రౌండ్లు పేల్చారు.

తామ్రపర్ణిలో ఆకస్మికవరదలు

24 గంటల్లో 8 సెంటీమీటర్ల వర్షం: ఇరువురు వ్యక్తులు వరదపాలు

మద్రాస్, జనవరి 12

మొన్న రాత్రి వర్షాధిక్యత వలన వచ్చిన తామ్రపర్ణి నది ఆకస్మిక వరదల వలన తిరునల్వేలి టౌన్‌లో ఇద్దరు వ్యక్తులు కొట్టుకుపోయారని, తామ్రపర్ణి మధ్యగల మండపాలలో రక్షణ పొంది 81 మంది అగ్నిని ర్వాపక దళముచే రక్షింపబడినారని నిన్న ఇచటికందిన సమాచారమునుబట్టి తెలిసినది.

నదిలో నీటి మట్టం నిన్నఉదయం అకస్మికంగా 17 అడుగులు పెరిగినప్పటికి మధ్యాహ్న సమయానికి తగ్గుముఖం పట్టింది. తిరునల్వేలి టౌన్‌లో నిన్న ఉదయం కూడ వర్షించుచునేయుండింది. నిన్న ఉదయం 8 గంటల వరకు గత 24 గంటలలో 8 సెంటీమీటర్ల వర్షం పడింది. మనిముత్తార్ ఆయకట్టులో కూడ అధిక వర్షం కురిసిన ఫలితంగా మనిముత్తార్ ఆనకట్టపైనుండి నీరు నిన్న ఉదయం అమితంగా ప్రవహించింది. వర్షఫలితంగా తిరునల్వేలికి రాకపోకలు బంద యాయి. పెక్కు తోటలు, వరిపొలాలు జలపూర్ణమైనవి. కర్ర సామాను, వేళ్ళతో పెకలిన చెట్లు, పశువులు, గృహావసర వస్తువులు ప్రవాహవేగములో తేలియాడుచుకన్పించాయి.

నది మట్టం అకస్మికంగా పెరిగినందునీ ఆచార ప్రకారం సమీప కురుకుత్తురాయ్ ఆలయ మందలి సుబ్రహ్మణ్యేశ్వరుని విగ్రహమును తామ్రపర్ణి నదీతీరమందలి యింకొక ఆలయంలోనికి తొలగించుటకు గూడ అవకాశం లేకపోయింది. నిన్న ఉదయం పురపాలక కమిష్నర్ తగ్గు ప్రాంతాలలో నివసించువారిని సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని హెచ్చరిస్తూ టౌన్‌నంతా తిరిగారు.

ఖనిజసంపద అభివృద్ధి

ఒక కంపెనీ స్థాపనకు రాష్ట్రప్రభుత్వ యోచన

హైద్రాబాద్, జనవరి 12

రాష్ట్రములోని ఖనిజ సంపద అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఒక కంపెనీని ఏర్పాటుచేయదలుస్తున్నటుల నేడు అధికారికంగా తెలిసింది. 800 టన్నుల ఉత్పత్తిచేసేలో పెంపరేచర్ కార్బనైజేషన్ ప్లాంట్‌ను నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వము ఒక స్కీమును సిద్ధము చేసింది. ఈ స్కీమును భారతప్రభుత్వము పరిశీలిస్తున్నది.

సింధు నదీజలాల ఒప్పందం

ధ్రువీకరణ పత్రాలు అందచేసుకోబడుట

కొత్తఢిల్లీ, జనవరి 12

ఇండియా-పాకిస్తాన్‌లమధ్య చేసుకోబడిన సింధు నదీజలాల ఒప్పందము నేడు ధ్రువీకరణ పత్రాల రెండు ప్రభుత్వాలు అంద చేసుకొనడములో అమలులోనికి వచ్చింది.

ఈ ఒప్పందము కరాచీలో సెప్టెంబరు 19వ తేదీన చేసుకోబడినది. ఐతే ఇది గత ఏప్రిల్ నుండే అమలులోనికి వచ్చినట్టు లెక్కకట్టబడగలదు....

విషాన్నంచే 10 మంది మృతి

బెల్గాంలో దుస్సంఘటన

బెల్గాం, జనవరి 12

విషాన్నమును తినుటవలన 3 గురు స్త్రీలతోకూడి 6 గురు నిన్న ఇచట మృత్యువు పాలయ్యారు.

నగరములో ఒక హరిజన కుటుంబమిచ్చిన ఆతిథ్యములో పాల్గొన్న దాదాపు 80 మందిని గత సోమవారము బెల్గాం వైద్యశాలలో ప్రవేశపెట్టారు. ఆదివారము హరిజన కుటుంబమిచ్చిన ఆతిథ్యములో దాదాపు 300 మంది పాల్గొన్నారట. మరునటి రోజు మిగిలిన భోజన పదార్థాలను కొందరు భుజించారట. తోడనే వారికి కుట్టు ప్రారంభము కాగా వైద్యశాలలో ప్రవేశపెట్టారు.

ఆతిథ్యానంతరము తమ గ్రామాలకు తిరిగి వెళ్ళిన వారిలోకూడ 4గురు మరణించినట్లు నిరాధారమైన వార్త.

సంక్రాంతి ఎన్నికకు!

రామ్ డ్రెసెస్

అందమునకు, మన్నికకు, పొదుపుదనమునకు తగినవి.

సంక్రాంతికి 5 నుండి 10 శాతం తగ్గింపు

షోరూమ్ & సేల్స్ రూమ్

సుల్తాన్‌బజార్ క్రాస్, హైద్రాబాద్.

తయారుచేయువారు:

ఎస్. బి. రామ్ & కంపెని

ఇండస్ట్రియల్ ఏరియా, ఆజమాబాద్, హైద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ అంతటా స్టాకిస్టులు

[A. A.]

సంక్రాతికి క్రొత్తస్టాకు

శుభముహూర్తములకు, బహుమతులకు, వెంగుబాకు, కంచి, పట్టు వస్త్రములకు

N.N CLOTH MERCHANT ESTD 1914.

నీలకంఠం సర్సిములు

సిల్కు చీరెల బట్టలదుకాణం.

సుల్తాన్‌బజారు, హైద్రాబాద్. ఆం. ప్ర. ఫోన్: 4907.

ఆబిడ్సులో సబ్‌వే నిర్మాణం

జాన్ హోటల్ దగ్గర స్థలనిర్ణయం

హైద్రాబాదు, జన 12

ఒక లక్ష రూపాయల ఖర్చుతో ఆబిడ్సు రోడ్డుకు అడ్డంగా కాలిబాట వంతెన (సబ్‌వే) నిర్మాణం జరిగిన వెంటనే గన్ ఫౌండ్రీ వద్ద ఉన్న స్కూలు ప్రాంతంలో కనపడే జనసద్దీ దానంతటదే సర్దుకుంటుంది

దీనిని నెల కొల్పడానికి జాన్ హోటల్ దగ్గర స్థలనిర్ణయం జరిగింది నగరంలో ఈ నమూనాలో తయారయ్యే వంతెన యిదే మొదటిది.

ఈ వంతెన నిర్మాణ ప్రతిపాదన మున్సిపల్ బడ్జెట్ పద్దులో చేర్చబడింది. దీని పరిశీలనలు నగర సాంకేతిక నిపుణునిచే పూర్తిచేయబడినవి. ఈ నిర్మాణం వల్ల ఉపయోగం కనపడితే మిగతారద్దీ ప్రాంతాలలో కూడ యీ మాదిరివి యేర్పాటు చేయవచ్చని భావించబడుచున్నది.

ఆంధ్ర ప్రదేశ్ అవతరించిన తర్వాత రాజధానీనగరంలో జనాభా కట్టలు తెంచుకొని పెరిగినందు వల్ల జనరద్దీని అదుపులోకి తేవడం కష్టమైన తీరని సమస్యగా పరిణమించింది. ఉదాహరణకు, జాన్ హోటల్ విషయ సుబ్బన్ యింటి పరిసరాలలో చాలా విద్యా సంస్థలు ఉన్నాయి. వాటిలో 15 వేల మంది విద్యార్థులు పిల్లలు విద్యాభ్యాసం చేస్తున్నారు. మంచి తొందర పని వేళలందు యీ ప్రాంతాలలో రద్దీ యేర్పడటం దానిని సర్దుబాటు చేయడానికి పోలీసు సిబ్బంది విపరీతంగా శ్రమకు గురికావలసి వస్తున్నది.

ఇంజనీరింగ్ పరిశ్రమల కార్మికుల వేతనం

పెంచాలని ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విజ్ఞప్తి

కోయంబత్తూర్, జన 12

ఇచట సమావేశమైన అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఇంజనీరింగ్ పరిశ్రమలందలి కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచాలని నిన్న ఒక తీర్మానం చేసింది.

ద్వితీయ ప్రణాళికలో సాధించబడిన అభివృద్ధివలన పెట్టుబడిదారులు లాభపడినారు. కాని కార్మికులకు యేమాత్రం లాభం కలుగలేదని, ఇంజనీరింగ్ పరిశ్రమ లందలి కార్మికులు తమ లక్ష్య సాధనకై సంఘీ భావం కలిగియుండాలని యీ తీర్మానంలో కోరనైనది.

తృతీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వ రంగమున గొప్ప లోహ, ఇంజనీరింగ్ పరిశ్రమలు స్థాపించబడుచున్నందున యీ సమావేశం సంతృప్తి వెల్లడించింది.

బాస్వాడా పంచాయతీ ఎన్నికల ఫలితాలు

నిజామాబాద్, జనవరి 12

బాస్వాడా గ్రామ పంచాయతీ ఎన్నికలు యీనెల 6 న జరిగినవి. డాక్టర్ జి.ఆర్. నిజాంపేట్కర్ పోటీ లేకుండా ఎన్నికైనారు. శ్రీ బాజె లక్ష్మయ్య. ఆకంగారి కిష్టారెడ్డి, లక్ష్మయ్య (హరిజన్) రాజమల్లయ్య, లజ్జాగౌడ్, సాటికే బాలయ్య, సుకశీర్థ కర్మ ఎన్నికలలో పోటీచేసి గెలుపొందారు.

హామర్ షెల్డు భారతదేశ యాత్రికుడు

న్యూయార్క్, జనవరి 12

డాగ్ హామర్ షెల్డు శీఘ్రముగా న్యూయార్క్‌నకు తిరిగివచ్చు నిర్ణయంవల్ల కెయిరో, గజా, బీరుట్, బొంబాయి, న్యూఢిల్లీలను దర్శించుట రద్దుచేయబడినది. వీరు తర్వాత వీటిని దర్శిస్తారా? లేదా? అను విషయమై యెట్టి సమాచారము అందలేదని రూటర్ వార్త.

ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయడ మేమనగా నా క్లియంటు శ్రీ మద్ది విఠల్ దాస్‌గారి భార్య శ్రీమతి మద్ది సులోచనాబాయి గారు శ్రీమతి పెద్ద లక్ష్మమ్మగారి గృహము నెం. 12-1-1085 పాత మల్లేపల్లిలోగల దానిని కొనుటకు సమ్మతించి యింటి యజమానికి కొంత ధనము యిచ్చియుండెను. కావున పై ఒడంబడికకు ఎవరికైన యెట్టిఆక్షేపణలు ఉన్నయెడల తగిన ఆధారములచే మాతోకలసి వారము దినములలో తీర్మానము చేసుకొనగలరు. లేనిచో అమ్మకపు రిజిస్ట్రీ చేయించుకోబడును. తరువాత రిజిస్ట్రీ యెవ్విధమైన ఆక్షేపణలు చెల్లనేరవు. ఇట్లు

వెంకట నరసయ్య,
ఎం. నరసయ్య.
అడ్వొకేట్లు మహారాజ్‌గంజ్
హైద్రాబాద్.

శార్వరి సం॥ పుష్య బ॥ ఏకాదశి
సా 4-37 అనూ రా 12-43
ఉత్తర 7-42 వరకు తెవ5-52 నుంచి
(శాలివాహన శకము: 23-10-1882)
13-1-1961 శుక్రవారము

"అని పలికి యగ్ని వలగొని తన దేవాము దానిలోన దడయక యిడినం గని బోయ విస్మయంబున, మనమూగఁగ గొంత సేపు మ్రాన్పడి యుండెన్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 జనవరి 13
శుక్రవారము

పరీక్షా విధానములో సంస్కరణ

కొత్తఢిల్లీలో జరిగిన విద్యావేత్తల సమావేశములో ప్రసంగించుచు భారత ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి పరీక్షా విధానములో సంస్కరణలను గూర్చి ప్రస్తావించి యున్నారు. ప్రస్తుతము అమలులో నున్న పరీక్షా విధానము తృప్తికరముగా నుండలేదనియు, యిందులో మార్పులు అవసరమనియు, యీ మార్పులను గావించుచు ఒక ప్రణాళిక రూపొందించబడినదనియు, త్వరలో యీ ప్రణాళిక అమలు జరుగగలదనియు భారత ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి తమ ప్రసంగములో వివరించి యున్నారు. ఈ సమావేశములో వివిధ రాష్ట్రాల విద్యాశాఖ డైరెక్టర్లు, సెకండరీ బోర్డుల అధ్యక్ష, కార్యదర్శులు మొదలైనవిద్యావేత్తలు పాల్గొనియున్నారు. ఇటువంటి ప్రాతినిధ్యము కలిగిన సమావేశములో జరిగిన నిర్ణయమునకు అత్యధికమైన విలువకలదని చెప్పవచ్చును.

పరీక్షా విధానములో మార్పులు చేయవలసిన ఆవశ్యకతను యెంత మాత్రము కాదనుటకు వీలులేదు. కాని కేవలము పరీక్షా విధానములో మార్పు చేసినంత మాత్రాన విద్యారంగములో మనకు కనుపించుచున్న లోటుల నివారణ జరుగగలదని చెప్పుటకు వీలులేదు. పరీక్షలు, అందులో సంపాదించు గుణములు, విద్యార్థి యొక్క యోగ్యతకు సరియైన ప్రతిబింబములు కాజాలవని నిస్సందేహముగా చెప్పవచ్చును. అందుచేత పరీక్షావిధానములో మార్పు కావలెనని కోరుటలో యెటువంటి అభ్యంతరము ఉండజాలదు. భారతప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శిగారు సెకండరీస్కూలు పరీక్షలో నూటికి యేబదిమంది అనుత్తీర్ణులగుచున్నారని తెలిపినారు. నిజమే; మన సెకండరీ పరీక్షల ఫలితాలు యెంతమాత్రముతృప్తికరముగా లేవు; ప్రతి సంవత్సరము అనుత్తీర్ణులసంఖ్య పెరుగుచుండుట వాస్తవమే. కాని యిందుకు ప్రస్తుతము అమలులోనున్న పరీక్షావిధానమే ముఖ్య కారణమా? పరీక్షా విధానములో కొంత మార్పు తీసికొనివచ్చినంత మాత్రాన, కొన్ని సవరణలు గావించినంత మాత్రాన పరీక్షా ఫలితాలలో అభివృద్ధి జరుగగలదా? యను ప్రశ్నలకు సమాధానాలు జాగ్రత్తగా ఆలోచించవలసి యుండును.

విద్యాప్రమాణాల సమస్యను గూర్చి సమగ్రముగా ఆలోచించి సముచితమైన నిర్ణయాలు చేయవలసి యుండును. కొంతకాలము నుండి మన దేశములో విద్యాప్రమాణాలు చాల పతనమై పోయినవి ఈనాటి పట్టభద్రుల అజ్ఞానము అందరికీ తెలిసిన సత్యమే అందుచేత యీపరిస్థితిని బాగుచేయవలెననినచో, ప్రాథమిక మరియు సెకండరీ దశలలో విద్యాప్రమాణాలను అభివృద్ధి చేయవలసి యుండును. విద్యాప్రమాణాల అభివృద్ధికి బోధనా ప్రమాణాల అభివృద్ధి ముఖ్య ప్రాతిపదిక. అందుచేత ప్రాథమిక మరియు సెకండరీ దశలలో విద్యాబోధనను గూర్చి యితోధిక శ్రద్ధను తీసికొనవలసి యుండును. సరియైన ఉపాధ్యాయుల నియామకము ప్రాథమిక మరియు సెకండరీ దశలలో మిక్కిలి అవసరమై యున్నది. ఇందుకు తోడుగా తరగతులలో విద్యార్థుల అత్యధిక సంఖ్య ఉపాధ్యాయునికి, విద్యార్థికి మధ్య సత్సంబంధాలు లేకపోవుట, ప్రతిదినము విద్యార్థులు తమ పాఠములను చక్కగాచదివి ఆకళించుకొనకపోవుట, పరీక్షలకు ముందు కొన్ని వారాలు మాత్రమే బాగుగా జీర్ణము చేసికొనట్టి పాఠాలలోని ముఖ్య ప్రశ్నలకు సమాధానాలను కంఠస్థము గావించుకొని, పరీక్షలు ముగిసిన వారము రోజులలో వానిని మరచిపోవుట మొదలైన లోటులను నివారించవలసి యుండును, ఈనాడు ప్రాథమిక మరియు సెకండరీపాఠశాలల్లోని బోధనా ప్రమాణాలు యెంత మాత్రము తృప్తికరముగా లేవు. గడచిన కొన్ని సంవత్సరాలలో విద్యారంగము నందు జరిగిన సంస్కరణలు చక్కగా అమలుచేయబడలేదు. ఇందుకుఉదాహరణములు తగు సాధన సంపత్తి, పరికరాల సౌకర్యము, సమర్థులైన ఉపాధ్యాయుల సదుపాయము లేనటువంటి బహుళార్థసాధక పాఠశాలలను చూపించవచ్చును. ఈ విధమైన పాఠశాలల వలన గూడ విద్యాప్రమాణాలు పతనమగుచున్నవి. అందుచేత ప్రాథమిక మరియు సెకండరీ దశల్లో బోధనా ప్రమాణాలను విద్యాప్రమాణాలను అభివృద్ధిచేయు విషయమై ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసి యుండును. అట్లు జరుగనంత మట్టుకు కేవలము పరీక్షా విధానాలలో మార్పు గావించినంత మాత్రాన ప్రయోజనము యేమి యును కలుగజాలదని చెప్పవచ్చును.

చమురు, ఖనిజ పరిశోధనల విషయమై రష్యాతో సంప్రదింపులు

సంతృప్తికరంగా యున్నవని శ్రీభుట్టో వెల్లడి

కరాచీ, జనవరి 12

పాకిస్తాన్‌లో చమురు, ఖనిజ పరిశోధనల విషయమై రష్యాతో జరిగిన సంప్రదింపులు సంతృప్తికరంగా యుండినవని పాకిస్తాన్ విద్యుత్, జాతీయ సంపదలమంత్రి శ్రీ జుల్ఫికార్ అలీభుట్టో నిన్న మాస్కోనుండి తిరిగి రాగానే ఇచట తెలిపారు.

మాస్కోకు వెళ్ళిన పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన శ్రీభుట్టో ఒకటి, రెండు తప్ప మిగతా అన్ని విషయాలు పరిష్కరింపబడినవని, మిగిలిన విషయాలుగూడా త్వరలోనే పరిష్కరింపబడతాయని తెలిపారు.

ఉస్మానియా ఎం. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) మార్చి 1960 ఫలితాలు

హైద్రాబాద్, జనవరి 12

ఈదిగువ నీయబడిన విద్యార్థులు ఉత్తీర్ణులైనారు:

శ్రీ పి. మధుసూదనరావు, 4 ఎమ్. నారాయణరెడ్డి.

ఐ.ఎ.ఎస్. ఉద్యోగుల సంఖ్య పెంపుదల

హెచ్చుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు

న్యూఢిల్లీ, జన 12

నానాటికీ హెచ్చుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు వీలుగా తమ ఐ.ఎ.ఎస్. ఉద్యోగుల సంఖ్యను పెంపొందించుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి యివ్వబడింది.

1958 లో ఆ ఉద్యోగుల సంఖ్య 1788, కాని యిప్పుడు ఆ సంఖ్యను 2010 కి పెంచారు. పంచవర్ష ప్రణాళికల అవసరాలదృష్ట్యా, 1950 నుంచి మూడు సంవత్సరాల కొకసారి ఆ సంఖ్యను సవరిస్తున్నారు 1950 లో ఐ.ఎ.ఎస్. ఉద్యోగుల సంఖ్య 897.

ఈ అదనపు సిబ్బందిని సమకూర్చుకునేందుకు సాలీనా పోటీ పరీక్షల ద్వారా ఐ.ఎ.ఎస్. కు ఎక్కువమందిని జేర్చుకోవడం ఒక మార్గం. గత మూడు సంవత్సరాలలోనూ యీ శాఖలోకి సాలీనా దాదాపు 70 మందిని తీసుకున్నారు. వచ్చే కొద్ది సంవత్సరాలలోకూడా యీసంఖ్యఇలాగే ఉండవచ్చు.

మరో మార్గమేమిటంటే యీ మధ్య నిర్వహించిన ప్రత్యేక రిక్రూట్‌మెంటు పద్ధతి. రాష్ట్రాల ఉద్యోగ శాఖల నుంచి ఉద్యోగులను ప్రమోట్ చేయడంద్వారా కొంత మందినీ, ప్రత్యేక పరీక్షలుపెట్టి, వాటి ఫలితాలనుబట్టి మరి కొంతమందినీ జేర్చుకోవడం యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషను సిఫార్సుపై, రాష్ట్రాల ఉద్యోగశాఖల నుంచి దాదాపు 200 మంది ఆఫీసర్లను ఐ.ఎ.ఎస్.లో జేర్చుకున్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషను జరిపిన ప్రాథమిక వ్రాత పరీక్ష. ఇంటర్వ్యూల ఫలితాలనుబట్టి 102 మంది అభ్యర్థులను ఐ.ఎ.ఎస్.లో చేర్చుకున్నారు.

వివిధ రాష్ట్రాలలో కొత్తగా అనుమతించబడిన ఐ.ఎ.ఎస్. ఉద్యోగుల సంఖ్యా వివరాలివి: ఆంధ్రప్రదేశ్-15; అస్సాం-80; బీహారు 188; గుజరాత్-110; మహారాష్ట్ర-155; మధ్యప్రదేశ్ - 1180; మద్రాసు - 141; ఒరిస్సా-100; పంజాబు-141; ఉత్తరప్రదేశ్-249; పశ్చిమ బెంగాలు-199; మైసూరు - 100; రాజస్థాన్ - 137; కేరళ-71; జమ్ము-కాశ్మీరు-33; ఢిల్లీ, హిమాచలప్రదేశ్-35.

లావోసు పరిస్థితిపై లార్డు హోమ్‌కు నెహ్రూ సమాధానం

లండన్, జన 12

లావోస్ పరిస్థితులపై విదేశీకార్యదర్శి శ్రీ నెహ్రూకు గత వారం వ్రాసిన జాబు సమాధానాన్ని భారతీయ డిప్యూటీ హైకమిషనర్ శ్రీ టి ఎన్. కౌల్ నిన్న అర్ల్ ఆఫ్ హోంకు అందజేశారు.

ఈ విషయాన్ని విలేకరుల గోష్ఠిలో తెలియజేసిన విదేశీ కార్యాలయాధికారి జవాబు వివరాలను తెలుపుటకు నిరాకరించారు.

లార్డు హోం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖలో 1958లో వాయిదా వేయబడిన అంతర్జాతీయ పర్యవేక్షక సంఘమును సమావేశపరచుటకు విజ్ఞప్తి చేసినట్లు రాయబార వర్గాలు భావిస్తున్నవి. అంతర్జాతీయ పర్యవేక్షక సంఘమునకు భారతదేశమే నాయకత్వం కలిగియుండి,

1962 సాధారణ ఎన్నికలలో ఎన్నికల పొత్తు

గణతంత్రపరిషత్ వర్కింగ్ కమిటీచేఉపసంఘ నివేదిక పరిశీలన

భువనేశ్వర్, జన 12

1962 సాధారణ ఎన్నికలలో యితరపార్టీలతో ఎన్నికల పొత్తులేకుండా పోటీచేయాలని ఉపసంఘము సమర్పించిన నివేదికను ఇచట జరుగుచున్న గణతంత్రపరిషత్ వర్కింగ్ కమిటీ సమావేశము నిన్న పరిశీలించింది.

రాష్ట్రంలో ఇతర రాజకీయ పక్షాలతో ఎన్నికలపొత్తును గూర్చిన అవకాశాలనివేదికనుసిద్ధంచేయుటకై గత అక్టోబర్‌లో జరిగిన పరిషత్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఒక ఉపసంఘం నియమింపబడియుండెను.

నిన్న వర్కింగ్‌కమిటీసమావేశము యీనివేదికను పరిశీలించినా యెట్టి అభిప్రాయము వెలిబుచ్చలేదనితెలియుచున్నది.

రాష్ట్ర మంత్రిమండలి మిశ్రమప్రభుత్వాన్ని రద్దుచేయాలని నవంబర్ 17న ఉత్కళ్ కాంగ్రెస్ నిర్ణయించింది. అనిర్ణయం తర్వాత పరిషత్ వర్కింగ్ కమిటీ సమావేశమౌట ఇదియే మొదటిపర్యాయం.

సింగపూర్‌లో మలయా మహమ్మదీయుల కుట్ర

సింగపూర్, జన 12

మలయా ముసల్మాన్, చీనీవర్గాలలో జాతి విద్వేషాలను రెచ్చగొట్టుటకు ఉద్దేశింపబడినకుట్రను సింగపూర్ ప్రభుత్వము తెలిసికొని కుట్రకు సంబంధించిన 15గురు వ్యక్తులను నిర్బంధించినట్లు నిన్న శాసనసభలో సాంస్కృతిక మంత్రి శ్రీ రాజారాం వెల్లడించారు.

ఒక మహమ్మదీయమతసంస్థ జనవరి 6వ వర్గ కలహాలను రేకెత్తించుటకు ప్రయత్నించిందని, ప్రభుత్వం అల్పసంఖ్యాకులైన మలయా మహమ్మదీయులను నిర్లక్ష్యంచేసి చైనావారికి సహాయము చేయుచున్నట్లు వారు ప్రచారంచేశారని, మతసంస్థ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా పోస్టర్లను అచ్చువేయించి ప్రభుత్వభవనంపైకి వెళ్ళుటకు ప్రజలను ప్రోత్సహించిందని, ప్రభుత్వం యీవిషయాన్ని బహు చాకచక్యంతో తెలిసికొని సంస్థనాయకులను నిర్బంధించి ప్రమాదంను తప్పించుకున్నదని శ్రీ రాజారాం చెప్పారు.

మాదకద్రవ్యాలపై ఒకే ఒప్పందం

ఆమోదంనిమిత్తం సమితి అధ్వర్యాన జరుగు సమావేశమునకు భారతప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, జన 12

ఆర్థిక సాంఘిక మండలి గతసమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని అనుసరించి, 1912, 1953వ సంవత్సరాలమధ్య కుదుర్చుకున్న రెండుఒప్పందాల స్థానే, మాదకద్రవ్యాలపై ఒకేఒక ఒడంబడికను ఆమోదించే నిమిత్తం సెక్రటరీ జనరలు వివిధదేశాల ప్రతినిధుల సమావేశం ఒకటి ఏర్పాటు చేశారు.

ఈసమావేశం న్యూయార్క్‌లో జనవరి 24వతేదీనప్రారంభంఅవుతుంది భారతప్రభుత్వం సమావేశకర్తల ఆహ్వానాన్ని అంగీకరించి సమావేశానికి ఈక్రింది ప్రతినిధివర్గాన్ని నియమించింది.

సెంట్రల్ రెవిన్యూబోర్డు సభ్యుడు ఆ ఉద్యోగరిత్యా భారతప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖలో సంయుక్త కార్యదర్శి అయిన శ్రీ బి.ఎన్. బెనర్జీ మాదకద్రవ్యాల కమిషనరు శ్రీతిలక్ రాజ్, సమితిలోని శాశ్వత భారత ప్రతినిధివర్గానికి ప్రథమ కార్యదర్శి, శ్రీ వి.ఎ కిడ్వాయ్.

ఆర్థిక మంత్రిత్వశాఖలో కార్యదర్శి శ్రీ వి. టి. దెహెజియా దరిమిలాను ప్రతినిధివర్గంలో సభ్యుడుగా చేరవచ్చును.

పత్తివస్త్రాలఎగుమతి ప్రోత్సాహక పథకం

అమలుకాలం పొడిగించాలని సంప్రదింపుల మండలి సిఫార్సు

బొంబాయి, జన 12

1961 జూన్ 30తో ఆఖరయ్యే పాదంలోగాచేసిన ఎగుమతులకుకూడా పత్తివస్త్రాల ఎగుమతి ప్రోత్సాహక పథకాన్ని తాత్కాలిక చర్యగా వర్తింపచేయాలని పత్తివస్త్రాల సంప్రదింపులమండలిసిఫార్సుచేసింది. ఇక్కడ జరిగిన ఆసమావేశానికి కేంద్రవాణిజ్య మంత్రి, శ్రీ నిత్యానందకనుంగో అధ్యక్షతవహించారు.

మొత్తంమీద వస్త్రోత్పత్తిలో పదిశాతం పెరుగుదలను సాధించేవిషయాన్నికూడా యీమండలి చర్చించింది. తృతీయ పంచవర్షప్రణాళిక ముసాయిదాలో జరుపిపరిశ్రమలో వివిధరంగాలకు నిర్దేశించబడిన లక్ష్యాలనుగురించి కూడా పరిశీలన సాగింది.

సమావేశానికి హాజరైనవారిలో శ్రీ కృష్ణరాజ్ ధాకర్సే, శ్రీ కస్తూరిభాయిలాల్ భాయి, శ్రీ రామవాధ్ ఎ. పోడర్, శ్రీ నెవిల్లి ఎస్. వాడియా, శ్రీ భరత్‌రామ్, శ్రీ జయంతిలాల్ అమృత్‌లాల్, శ్రీ ప్యారేలాల్, నెర్సేరియా, శ్రీ డి. ఎస్. జోషి, శ్రీ సి.ఎస్. రామచంద్రన్, శ్రీ పిడబ్ల్యు. ఆర్. నాటూ వున్నారు.

ఇరాన్‌లో ఎన్నికలు ప్రారంభం

తెహరాన్, జనవరి 12

200 మజ్లిస్ సభ్యులనుఎన్నుకొనుటకై ఇరాన్‌లో మొన్న పోలింగ్ ప్రారంభమైంది. సాధారణ ఎన్నికలలో జరిగిన అవకతవకల కారణంగా గత ఆగస్టులో మజ్లిస్ రద్దుపరచబడియుండెను. మధ్య తెహరాన్ నందలి యాజ్జులో ప్రారంభింపబడిన యీ పోలింగ్ నేటితో సమాప్తమౌతుంది

మహారాష్ట్ర రైతుల బృందం

రాష్ట్రప్రణాళికా మంత్రితో భేటీ

హైద్రాబాద్, జనవరి 12

షోలాపూర్ జిల్లా అభివృద్ధిమండలాలకు చెందిన 43 మంది యీనెల 9 వ తేదీన హైద్రాబాదు విచ్చేశారు. వీరు రాజేంద్రనగర్ శిక్షణా కేంద్రం. గోల్కొండ, గండిపేట, సాలార్ జంగ్ మ్యూజియము సందర్శించారు సాయంత్రం రాష్ట్రప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, యీబృందానికి తన నివాస స్వాగతం ఇచ్చారు. మంత్రి రైతులకు స్వాగతం చెబుతూ రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి నివృద్ధి జేయటానికి ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ చర్యల గురించి వివరించారు. ప్రత్యేకంగా నాగార్జునసాగర్ ఆనకట్ట కొత్తగా నెలకొల్పే ఎరువుల కర్మాగారాలు, భూసంస్కరణలు వగైరాల గురించి పేర్కొని, అభ్యుదయకాముకులయిన ఆంధ్రా రైతాంగానికి యీ అభివృద్ధి కార్యక్రమాలు నూతన జీవితాన్ని కొనితగలవని వాక్రుచ్చారు.

ఈబృందం భారత దర్శన పర్యటన వల్ల మంచి విజ్ఞానం పొందగలదని ఆశిస్తూ, ఇలాగే ఇతర రాష్ట్రాలను పర్యటించి అక్కడ జరిగే అభివృద్ధిని గాంచటానికి ఆంధ్రా ప్రదేశ్ నుంచి రైతుబృందాలను పంపగలమని శ్రీరంగారెడ్డి అన్నారు.

ఆఖరున మంత్రి రైతులతో స్వేచ్ఛగా కరచాలనంచేస్తూ విచ్చాపాటి మాట్లాడారు

భావనగర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రదర్శన శాలకు తండోప తండాలుగా ప్రజల రాక

భావనగర్, జనవరి 12

66 వ భారత జాతీయ కాంగ్రెసు సమావేశ స్థలమైన సర్దార్‌నగర్ లో యేర్పాటుచేసిన ఖాదీ గ్రామోద్యోగ ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఒక శాలను పెట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రదర్శనశాల 1000 చ. అడుగుల విస్తీర్ణంలో నెలకొల్పబడి ప్రభుత్వ రంగంలో అక్కడ పెట్టిన ఇతర రాష్ట్రాల విభాగాలన్నిటిలోకి అత్యంత ఆకర్షకంగా వున్నది సమాచార పౌరసంబంధాలశాఖ అజమాయిషీ క్రిందవున్న యీ రాష్ట్ర ప్రదర్శనశాలకు అసంఖ్యాకంగా ప్రజలువచ్చి తిలకించారు. ప్రధాని నెహ్రూ, ఇందిరాగాంధి, రక్షణమంత్రి శ్రీకృష్ణమేనన్, వాణిజ్యపరిశ్రమల మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి, భారత జాతీయ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీనీలం సంజీవరెడ్డి, ప్రధానకార్యదర్శులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇతర మంత్రులు సమావేశానికివచ్చిన ఇతర ప్రతినిధులు అనేకమంది సందర్శించారు. అందులో ప్రదర్శించిన వాటిని అందరూ మెచ్చుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో సహా ప్రజలు అధికసంఖ్యలో క్యూలోనిలిచి మరీ చూశారు ఆకర్షకంగా ప్రదర్శించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రదర్శనశాలకు బహుమతి రాగలదని ఆశించబడుతున్నది.

ప్రత్యేక పర్వతరాష్ట్ర నిర్మాణమే జరుగాలి

దానికై ఎట్టి త్యాగమైనా చేయుటకు పర్వతనాయకుల అభ్యర్థన

షిల్లాంగ్, జనవరి 12

ప్రత్యేకపర్వత రాష్ట్రమునునిర్మించుటకు ప్రధానమంత్రి నెహ్రూనుఒప్పించేయాలని యీరోజు జనవరి 8 రాత్రితో అంతమైన 3 రోజుల అఖిలపక్ష పర్వత నాయకుల సమావేశం నిర్ణయించింది. అఖిలపక్ష పర్వత నాయకులతో సంప్రదించుటకై శ్రీనెహ్రూ త్వరలోనే షిల్లాంగ్‌ను దర్శించాలని యీసమావేశం అభ్యర్థించింది.

శాంతియుత సంప్రదింపుల ద్వారా పర్వత రాష్ట్రం సాధింపబడకున్నచో ప్రత్యేక తూర్పు సరిహద్దు రాష్ట్ర నిర్మాణమునకై పర్వతప్రాంత ప్రజలు వారి నాయకులు యెట్టి త్యాగమునైనా చేయుటకు సంసిద్ధులై యుండాలని ఒక తీర్మానంలో కోరబడింది.

అస్సాం రాష్ట్రంలో పర్వత జిల్లాలకు ప్రత్యేక అధికారాలు కల్పించబడునని గత నవంబర్‌లో శ్రీనెహ్రూ పర్వత నాయకులతోచెప్పారు అయితే అట్టి ప్రత్యేకాధికారాలుగల పర్వత ప్రాంతము అంగీకార యోగ్యము కాదని, పర్వత ప్రాంత జిల్లాలతో ప్రత్యేక రాష్ట్రమే యేర్పాటుచేయాలని తీర్మానములో పేర్కొన్నారు.

ప్రధానమంత్రి శ్రీనెహ్రూ షిల్లాంగున దర్శించినపుడు అఖిలపక్ష పర్వత నాయకులు పునః సమావేశముకావాలని గూడా యీసమావేశంలోతీర్మానించనైనది.

చర్మ పరిశ్రమకు దాదాపు రు. 6 లక్షలు

ఖాదీ, గ్రామోద్యోగ సంఘం సహాయం

హైద్రాబాదు, జనవరి 12

గ్రామచర్మ పరిశ్రమల ప్రాముఖ్యమును గుర్తించి ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామోద్యోగ సంఘము 31 సంస్థలకు రు. 1,94.390 ఋణ రూపమున, రు. 1,89. 495 గ్రాంటు రూపమున యిచ్చినది. సహాయం పొందిన 31 సంస్థలలో 27 సహకార సంఘములు మిగిలినవి రిజిస్టర్ చేయబడిన సంస్థలు ఇదే సంవత్సరమున ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల డైరెక్టర్ కూడ ఋణ రూపమున రు. 2,69,010; గ్రాంటు రూపమున రు 91,695 21 సహకార సంఘాలకు ఇచ్చారు. ఈ విధంగా మొత్తము రు. 98,585 ఋణము, రు 2,82,275 గ్రాంటు 52 సంస్థలకు యివ్వబడి 1,175గురు గ్రామోద్యోగులు సహకారపద్ధతిలోకి తేబడినారు.

గ్రామములందు తోలు పరిశ్రమ చమార్ తదితరులకుఉపాధినికల్పిస్తుంది గత కొన్ని దశాబ్దాల నుండి గొప్ప గొప్ప చర్మ పరిశ్రమలు నెలకొల్పబడినప్పటికీ యింకా ఉత్పత్తి చాలా పరకు గ్రామాలలో జరుగుచున్నది.

మన జీవితముతో చర్మముతో చేయబడు వస్తువులు చాలా ఉపయోగపడును. అయినా వాటిని చేయువారిని మనము చాలా నిర్లక్ష్యము చేశాము. ఇపుడు చర్మ వృత్తిలో నుండు వారిని ఉద్ధరించుట కూడ ఒక సాంఘికోద్ధరణగా భావించి చర్మ పరిశ్రమకు తగు ప్రోత్సాహ మివ్వబడుచున్నది.

అస్సాం భాషా అల్లరులందు పాల్గొన్న కాంగ్రెస్ వారు

శ్రీ జైన్ నివేదికపై వచ్చే వారం ప్రదేశ్ కాంగ్రెస్‌తో శ్రీ సంజీవరెడ్డి చర్చ

న్యూఢిల్లీ, జన 12

ఈ మధ్య అస్సాంలోజరిగిన భాషా అల్లరులందు కొందరు కాంగ్రెసు వాదులు కూడా పాల్గొన్నారని కాంగ్రెసు అధ్యక్షునకు సమర్పించిన నివేదికలో శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ పేర్కొన్నారు.

గత జూలై మాసమున అస్సాంలో జరిగిన భాషా అల్లరులందు కాంగ్రెసు వారి పాత్రను గురించి నివేదిక సమర్పించుటకై కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి కేంద్ర మాజీ ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌ను కోరగా వారు యీ నివేదికను సమర్పించారు అస్సాం అల్లరులందు పాల్గొన్న కాంగ్రెసువారి పేర్లు కూడా నివేదికలో యున్నవట. కాంగ్రెసు అధ్యక్షులు యీ నివేదికను పరిశీలించి చర్య తీసికొను విషయము నిర్ణయిస్తారని పి. టి. ఐ. వార్త.

అస్సాం భాషా అల్లరులందు పాల్గొన్న కాంగ్రెసు వారిపై శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ సమర్పించిన నివేదికను గూర్చి వచ్చేవారం అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు కమిటితో చర్చించనున్నట్లు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి నిన్న ఇచట తెలిపారు.

త్రిపుర, మణిపూర్, అస్సాం పర్యటనకై జనవరి 18న బయలుదేరనున్న కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ జైన్ నివేదికను యీ వరకే అస్సాం ప్రదేశ్ కాంగ్రెసునకు పంపారు. నివేదికలో విశేషాలేమీ లేవని, అందు పేర్కొనబడిన వారిపై యిదివరకే కోర్టులో కేసులున్నాయని, అయితే యీ విషయంలో అస్సాం కాంగ్రెసు వారితో చర్చించు వరకు యేవిషయం చెప్పలేనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

హుగ్లీనదిలో పడవ ప్రమాదం

రేవు కమిష్నర్ల తక్షణ చర్యల వల్ల నివారించ బడినట్లు వార్త

కలకత్తా, జన 12

రేవు కమిష్నర్లు, నది పోలీస్ వారు నేటి మధ్యాహ్నం సమయానుకూలముగారక్షణ చర్యలు తీసికొన్నందున హుగ్లీ నదిలో ఘోరమైన పడవ ప్రమాదం నివారించ బడినది

ఇచటికి 10 మైళ్ళ దూరములగల అక్రా దగ్గర గంగా సాగర్ మేలాకు దాదాపు 50 మంది యాత్రికులను తీసికొని వెళ్ళుచున్న పడవ ఒక ప్రవాహ వేగమునకు గురియై రేవు కమిష్నర్ల నావతో ఢీకొన్నప్పు ఫలితంగా పెక్కుమంది ప్రయాణీకులు నదిలో పడిపోయారు. రేవు

పబ్లిక్ వర్క్స్ శాఖ

ఎలక్ట్రికల్ ఇంజనీరు కార్యాలయం (జనరల్)
ఆంధ్రప్రదేశ్, 11-5-44, రెడ్‌హిల్స్, హైదరాబాద్-4.

టెండరు ప్రకటన

పని పేరు	అంచనా మొత్తం	కంట్రాక్టు మొత్తం	బయానా ధనం డిపాజిటు
	రూ.	రూ.	రూ.
1. కర్నూలు ఎస్. ఎ. సి. బారక్స్ వద్ద రెండవ బ్యాచి 404 క్వార్టర్లకు విద్యుద్దీపాలు మొదలైన వాటిని అమర్చడం.	1,10,100/-	84,750/-	2,120/-
2. కర్నూలు ఎస్. ఎ. సి. బారక్స్‌వద్ద రెండవ బ్యాచి 404 క్వార్టర్లకు ఎల్.టి. ఓ హెచ్. మెయిన్లు, వీధి దీపాలు అమర్చడం.	61 300/-	54 400/-	1.880/-

పైన తెలిపిన రెండు పనులకుగాను సీలువేసిన టెండర్లు కావలెను. టెండర్లను దిగువ సంతకం చేసినవారు 1961 ఫిబ్రవరి 9 వ తేదీ సాయంత్రం 8 గంటల వరకు స్వీకరిస్తారు. అవి అదే రోజు సాయంత్రం 8-30 గం. లకు తెరవబడతాయి

ఇతర కంట్రాక్టు షరతులు, టెండరు పట్టీల ప్రతులను హైదరాబాదు-4, 11-5-44 రెడ్‌హిల్స్ లోని ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) కార్యాలయం నుంచి రెండు పనులకు వేరువేరుగా చలానాలు దాఖలుచేసి పొందవచ్చును. చలానాను, 1961 జనవరి 30 వ తేదీనగానీ అంతకుపూర్వం గాని ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలో రు. 10.20 న. పై. ల మొత్తాన్ని "ప. వర్క్స్ చెల్లింపులు III ఇతర చెల్లింపులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప. వ. శాఖ ఎలక్ట్రికల్ "ఇంజనీరు (జనరల్) పద్దుకు వసూళ్లు" అనే శీర్షికకు జమకట్టి పొందాలి.

1961 జనవరి 30 వ తేదీ అనంతరం టెండరుపట్టీలు విక్రయింపబడవు ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) డివిజనులో నమోదుకాని కంట్రాక్టర్లు టెండరుపట్టీలు పొందటంకొరకుగాను వారు ఆంధ్రప్రదేశ్ లైసెన్సింగ్ బోర్డు కార్యదర్శి నుంచి పొందిన ఎలక్ట్రికల్ కంట్రాక్టర్ల లైసెన్సు యొక్క ధృవపరచబడిన (గెజిటెడ్ అధికారిచే) ప్రతిని పట్టీలు కొనుగోలు సమయంలో దాఖలుచేయాల్సి వుంటుంది.

టెండరు పట్టీల కొరకు దరఖాస్తులు పెట్టేటప్పుడు టెండర్లు, ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లను కూడా దాఖలుచేయాలి.

(సం.) ఎం. ఎ. సత్తార్
ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) ఆంధ్ర ప్రదేశ్.

సిటీ మునిసిపాలిటీ వరంగల్

టెండర్ నోటీసు

వరంగల్ మున్సిపాలిటీలోని 23 రోడ్లకు తారువేయుటకు గాను (K-2) పీస్‌వర్కు కంట్రాక్టుపైన 24-1-1961 సా॥ 2-0 లోపున అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అంచనా వేయబడిన మొత్తము రు. 1,00,000/- అదే రోజు సాయంత్రం 3-0 గం. టెండర్లు తెరువబడును. షెడ్యూలు మరియు టెండరు ఫారముల అమ్మకమునకు ఆఖరి తేది 23-1-1961 టెండర్లు పైన పేర్కొనబడిన ప్రకారము నిర్ణీత ఫారములోనే పంపవలెను.

ఇతర వివరములు మున్సిపల్ కార్యాలయములో పొందవచ్చును. టెండరువెంట కంట్రాక్టు మొత్తములో 2½ శాతం పైకమునకు బ్యాంక్ చలాన్ జతపరచ వలెను.

కె. రామకృష్ణయ్య చౌదరి
బి. ఎ. బార్-ఎట్-లా.
ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ సిటీ మున్సిపాలిటీ, వరంగల్.

సంక్రాంతికి నూతన స్టాకు వచ్చినది!

బ్లౌజు పీసులకు తగిన రంగులలో గల అందమైన డిజైనులలో ఆకర్షణీయరంగులలో అధునాతన ఎంపికలకు అందమైన వీరెలు, మరియు పురుషులకు ఉలెన్, రాయన్ సూటింగులు.

నీలకంఠం బాలకిష్టయ్య
బట్టలదుకాణం
సుల్తాన్‌బజార్, కోఠి గేటు ఎదుట, హైద్రాబాద్.
[A. A.]

త్వరలో సిమెంట్‌పై ఆంక్షలు

మంగుళూరులో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటన

మంగుళూరు, జన 12

సాధారణంగా ప్రభుత్వం వాణిజ్య వ్యాపారాల మార్గానికి అడ్డంరావాలని కోరుకోదని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి స్థానిక వాణిజ్యమండలి సమావేశంలో చెల్లడించారు.

ప్రభుత్వాలు ఎప్పుడూ వీటికి స్వేచ్ఛ, అవకాశాలు కల్పించాలని ఆశిస్తూవుంటాయని ఆయన అన్నారు

వాణిజ్యమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గౌరవార్థము మండలి కార్యాలయంలో నక్షత్రులు విందుచేసి స్వాగతపత్రం సమర్పించారు.

స్వాగతపత్రములో మండలి పేర్కొన్న అంశాలలో ఆహారదినుసులు యితరవస్తువులకు సంబంధించిన వ్యాపారాలు స్టేట్ ట్రేడింగ్‌కు వప్పచెప్పటం వర్తకులకు ఆందోళన కలిగిస్తుందన్న అంశాన్ని ప్రస్తావించి, పరిస్థితులదృష్ట్యా కొన్నింటిని మాత్రమే ప్రభుత్వం స్టేట్ ట్రేడింగ్ పరం చేసిందని చెబుతూ, ఉదాహరణకు సిమెంట్ స్టేట్ ట్రేడింగ్‌కు అప్పగించబడిందని, దానికి కారణం దేశంలో సాగుతున్న పొదుపుఉద్యమేనని శ్రీ లాల్ బహదూర్ అన్నారు. సిమెంట్ ధర, సరఫరా అమ్మకములమీద తాను కంట్రోలు విధించ నిశ్చయించినట్లున్నూ తర్వాత దీని అవసరం తీరినప్పుడు ప్రభుత్వం యీ ఆంక్షలను రద్దుచేస్తుందనీ ఆయన చెప్పారు.

మంగుళూరు రేవును అభివృద్ధిచేసే విషయాన్ని ప్రణాళికా సంఘము తీవ్రంగా పరిశీలిస్తున్నదని, రేవు యొక్క ప్రాముఖ్యాన్ని సంఘం గమనించిందని, ఇనుముగురించి మాట్లాడుతూ ఈదేశంలో లభ్యమయ్యే ముడి యినుముకు మంచిగిరాకియేర్పడిందని రుమేనియా యిక్కడినుంచి ఒక మిలియన్ టన్నులు యేటా ఎగుమతి చేసుకొంటున్నదని శ్రీ శాస్త్రి వివరించారు.

రూడా ఉరుండిపై బెల్జియం ధర్మకర్తృత్వం

రద్దు పరచాలని రష్యా అభ్యర్థన

మాస్కో, జన 12

మధ్య ఆఫ్రికా భూభాగం రుఉండా రుండిపై బెల్జియం ధర్మకర్తృత్వమును రద్దు పరచాలని సోవియట్ ప్రభుత్వం నిన్న కోరింది.

లుముంబాను బలపరచు సైనికులపై దాడిచేసిన లుముంబా ప్రత్యర్థి సైనికులు రుఉండా ఉరుండి ప్రాంతమును ఉపయోగించుకున్నందున రష్యా పై విధంగా కోరినట్లు తెలియుచున్నది.

జబ్బల్‌పూర్ మేయర్‌గా శ్రీ తివారి 7 వ పర్యాయం ఎన్నిక

జబ్బల్ పూర్, జన 12

జబ్బల్ పూర్ పురపాలక సంఘాధ్యక్షులుగా స్వతంత్ర అభ్యర్థి పండిత్ భవాని ప్రసాద్ తివారి నిన్న ఎన్నికైనారు. శ్రీ భవాని ప్రసాద్ కు 27 ఓట్లు అతనితో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి. ఆర్. గోపాల్‌కు 12 ఓట్లు వచ్చాయి.

పురపాలక సంఘములో అధిక సంఖ్యాకులగు పి. ఎస్. పి. వారు శ్రీ తివారిని బలపరిచారు.

శ్రీ తివారి యింతవరకు 6 పర్యాయములు పురపాలక సంఘాధ్యక్షులుగా ఎన్నికైనారు ప్రస్తుతం ఏడవ పర్యాయంగా ఎన్నుకోబడినారు.

జనాభాలెఖిల సేకరణ శిక్షణ తరగతులు

హైద్రాబాదు, జన 12

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కొంత మంది ఆఫీసర్లూ, ఉపాధ్యాయులూ జనాభాలెక్కల సేకరణ శిక్షణ తరగతులకు రావడంలేదనీ, లేదా హాజరవడానికి నిరాకరిస్తున్నారనీ ఆంధ్ర ప్రదేశ్ జనాభాలెక్కల సేకరణశాఖ సూపరింటెండెంటుకు సమాచారం అందిందని ఆ కార్యాలయం యీవారోజు పత్రికా ప్రకటనచేస్తూ తెలియజేసింది. జనాభాలెక్కల చట్టంక్రింద అది పెద్ద నేరమనీ, ఆ నేరానికి వెయ్యి రూపాయలు జరిమానా విధించబడవచ్చుననీ అందరికీ తెలియజేయడమవుతోందని ఆ ప్రకటనలో హెచ్చరించబడింది.

నాల్గవ తరగతి ప్రభుత్వోద్యోగుల సభలు

హైద్రాబాదు, జన 12

అఖిల ఆంధ్ర ప్రదేశ్ నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ, హైద్రాబాదు శాఖ సుహాసభలు యీ నెల 25,26 తేదీలలో సెక్రటేరియట్‌లో జరుగుతాయి. మొదటి రోజున మహా సభలను ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ప్రారంభిస్తారని, మర్నాడు ముఖ్యమంత్రి జాతీయ పతాకావిష్కరణ జరుపుతారని, పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరు సత్యనారాయణ రాజు రెండు రోజులు జరిగే యీ సభా కార్యక్రమాలలో పాల్గొంటారని, యీ సందర్భంలో మంత్రులను కలుసుకొన్న సంస్థ ప్రతినిధులు తెలుపుతున్నారు.

లావోస్‌పై 14 రాజ్యాల సమావేశం

కాంబోడియా ప్రతిపాదన

వాషింగ్టన్, జనవరి 12

లావోస్ పరిస్థితిని చర్చించుటకు జెనీవా రాజ్యాలతోపాటు 14 రాజ్యాల సమావేశాన్ని యేర్పాటుచేయాలని కాంబోడియా విదేశాంగ మంత్రిత్వము ప్రతిపాదించినట్లు కాంబోడియా రాయబారకార్యాలయం నిన్న ప్రకటించింది.

జనీవా రాజ్యాలతోపాటు, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘసభ్యదేశాలు కా అమెరికా, లావోస్ పొరుగురాజ్యాలు ఈసమావేశంలో పాల్గొనాలని కాంబోడియా సూచించింది. ఈ ప్రతిపాదన ఆయా దేశాలకు కాంబోడియా అందజేసింది.

బోన్ ఓం అభ్యంతరమునకు రష్యా ఖండన

లావోస్ సంబంధి కమ్యూనిస్టు సైనికులకు రష్యా విమానాలద్వారా ఆయుధములను సరఫరాచేయుచున్నదని యువరాజు బోన్ ఓం ప్రభుత్వం రెండవ అభ్యంతరాన్ని రష్యా ఖండించింది.

8 రోజుల తర్వాత అమెరికాప్రభుత్వంలో గొప్పమార్పురాగలదు. జాన్ కెన్నడి అధికారం స్వీకరించినవిదవారి ప్రవర్తనపై లావోస్ సమస్య ఆధారపడి యుంటుందని ఇచటిరాయబార వర్గాలవారుఅనుకొంటున్నారు.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

శనివారం జనవరి 14

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ అండాళ్ తిరుప్పావై 6.45 భక్తిరంజని, 7-00 తె.వా., 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 10-15 క్రికెట్ వ్యాఖ్య, 12.20 విరామ సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడనుండిరిలే), 1-30 లలిత్ సంగీత్: ఆర్. కనకవల్లి, 1-50 తె. వా, 2-00 రవిశంకర్ సితార్, 2.10 ఉ-వా, 2 20 క్రికెట్ వ్యాఖ్య, 3 20 వాతావరణ సూచన, విరామ సంగీత, 3-45 బాలానందం, 4-15 క్రికెట్ వ్యాఖ్య, 4-40 ప్రసార సమాప్తి.

సా॥ 5 00 పండుగబజారు (విజయవాడ నుండిరిలే) 3-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 సంస్కృత కవి మాలా: బిల్హణ కవి ఉదాహరణాత్మక ప్రసంగము (హిందీ, 7-30 (విజయవాడ వలె), 7-40 ప్రసంగము (ఉర్దూ), 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-00 ఆంగ్లములో, 8-15 ఘులామ్ మహమ్మద్ ఖాన్: సారంగి, 8-30 (ఢిల్లీ నుండి రిలే), 8-40 విరామ సంగీతం, 8-45 నేటి ప్రసంగము, 8-55 విరామ సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హాయిద్రాబాదు -బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86మీ (9720 కిలోసై)

మ॥ 10-15 హైదరాబాద్ ఎ వలె, 2-00 బొమ్మరిల్లు (విజయవాడ నుండి రిలే), 3-00 హైద్రాబాదు ఎ వలె. 3-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల, కార్యక్రమము, 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎవలె, 7-45 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 7-55 హైద్రాబాద్ ఎ వలె, 9-15 విజయవాడవలె, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, తిరుప్పావై: 6-40 భక్తిరంజని: దేవీస్తుతి, 7-00 తె.వా, 7-15 చల్లపల్లి సీతాదేవి, 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 "వనితావాణి", 1-30 లలిత సంగీతం, 1-50 తె.వా, 2-00 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-00 పండుగ బజారు, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 పుస్తక సమీక్ష: అక్కిరాజు వెంకటేశ్వరశర్మ, 7-45 ఫిల్మ్ సంగీతం, 8-00 చల్లపల్లి సీతాదేవి, 8-30 రేడియో వార్తావాహిని (ఢిల్లీ నుండి రిలే), 8-40 లలిత సంగీతం, 9-00 ఆం-వా, 9-15 సుబ్బన్న పెళ్లాం పాతివ్రత్యం నాటిక, రచన: బందా కనక లింగేశ్వరరావు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

అమెరికా ప్రెసిడెంటు విధులు-అధికారాలు

రాయబారి బంకర్ వివరణ

పిలాని, జన 12

అమెరికా రాయబారి ఎల్సువర్త్ బంకర్ జనవరి 6వ యివట ఒక కొత్త ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ అమెరికా కొత్త ప్రెసిడెంటును గురించి పరిచయం చేశారు.

"అమెరికాలో ప్రెసిడెంటుఎన్నిక" అనే ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ, అమెరికా ప్రెసిడెంటు అధికారాలు విధులు ఏమిటో వివరించి చెప్పారు. ఈ ప్రదర్శనలో చిత్రాల ద్వారా ఈ అధికారాలు, విధులను గురించే చూపబడుతుంది.

"భారత దేశానికి మంచి మిత్రుడైన" కొత్త ప్రెసిడెంటు త్వరలో అమెరికా ప్రభుత్వ సారథ్యం స్వీకరిస్తారు. (జనవరి 20 న కొత్త ప్రెసిడెంటు పదవీ స్వీకారం జరుగుతుంది) అని శ్రీ బంకర్ చెప్పారు.

"చరిత్రలో అతి క్లిష్టమైన కాలములో ఈ కొత్త ప్రెసిడెంటు అధికారం స్వీకరిస్తున్నారు. అయితే ఇది ప్రజ్ఞ చూపటానికి మంచి అవకాశం ఉన్న కాలం కూడాను" అని శ్రీ బంకర్ అన్నారు. "ఈ కొత్త ప్రెసిడెంటు వయస్సులో పిన్న అయినా అనుభవం లేని వ్యక్తి మాత్రం కాదు. 14 సంవత్సరాలుగా అమెరికా కాంగ్రెసు సభ్యుడుగా ఆయనకు మంచి అనుభవం ఉన్నది. అంతకు ముందు రెండవ ప్రపంచ యుద్ధ కాలములో నౌకాదళంలో గొప్ప సాహసం ప్రదర్శించి దేశ మన్నలకు పాత్రుడైన వ్యక్తి" అని చెప్పారు శ్రీ బంకర్.

మధ్యప్రదేశ్‌లో అగ్రకులాల వారికి పాకీ పని ఉద్యోగాలు

అంగీకరించిన వారికి జీతంతో పాటు రూ. 90లు ప్రత్యేకభత్యం

భోపాల్, జన 12

రాష్ట్రంలోని సవర్ణ హిందువు (అగ్రకులాలువారు) లెవరైనా మునిసిపల్, మున్సిపల్ కార్పొరేషన్‌ల ప్రాంతాలలో పాకీ పనిచేసే వారి ఉద్యోగం చేయడానికంగీకరిస్తే వారికి నెల జీతంతోపాటు రూ. 90 లు స్పెషల్ అలవెన్సుయిచ్చి ఈ విధంగా యిక్కడ అంటరానితనాన్ని (రాక్షసి) రూపుమాప సంకల్పించబడింది.

టి దుకాణాలు హోటళ్ళు ప్రారంభించే హరిజనులకు ఆర్థిక సహాయంచేసి వీటి నిర్వహణకు తోడ్పడి వారిని ప్రోత్సహించటం జరుగుతుంది.

మధ్యప్రదేశ్ తెగల సంక్షేమ శాఖామంత్రి శ్రీ రాజా నరేష్ చంద్రసింగ్ అధ్యక్షతన జరిగిన తెగల సంక్షేమశాఖ స్థాయీసంఘ సమావేశములో యీ నిర్ణయాలు తీసుకోబడినవి. పాకీ పనిచేయడాని కిష్టపడ్డ సవర్ణ హిందువులకు ప్రత్యేక భత్యఏర్పాట్లు చేయడానికి 2 లక్షల రూపాయలు ప్రతి యేడు ఖర్చుపెట్టటానికి సమావేశములో నిర్ణయం తీసుకోబడింది.

తూప్రాన్ పంచాయతీ ఎన్నికలు

మెదక్, జన 12

తూప్రాన్ గ్రామ పంచాయతీకి యిటీవల జరిగిన ఎన్నికలలో శ్రీయుతులు ఆర్. సత్యనారాయణ జి. సర్వయ్య, ఆర్. రామకిష్టయ్య, సాలారామన్న, ఆర్. ఎస్. నారాయణ, కె. పెద్దరాములు షేక్ అహ్మద్, శ్రీమతి పార్వతమ్మ ప్రభృతులు ఎన్నికైనారు. స్వతంత్ర పార్టీచే బలపర్చబడ్డ స్వతంత్రులతో వీరు ఎన్నికలలో పోటీ చేశారు. స్వతంత్రంగా ఎన్నికలలో పోటీచేసిన యిద్దరు శ్రీ రామలింగారెడ్డి, యస్. బిచ్చిగెలుపొందారు.

గజ్వేల్ విజోన్ ఎన్నికల అధికారి శ్రీ మదన్ మోహన్ ఎన్నికలను నిర్వహించి ఫలితాలను ప్రకటించారు.

కాంగ్రెసు పార్టీకిచెందిన మహిళా అభ్యర్థిని శ్రీ పార్వతమ్మకు ఎన్నికలలో చాల గట్టిపోటీ యేర్పడినప్పటికి విజయాన్ని సాధించగలిగింది. ఆమె ఎన్నికలలో పురుషుని (శ్రీ బి. గోపాలరెడ్డి) ఎక్కువ ఓట్ల మెజారిటీతో పరాజితుని చేయటం గమనార్హం. తూప్రాన్ మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. సత్యనారాయణ కూడా గెలుపొందారని ప్రకటించటంతో పంచాయతీలో కాంగ్రెసుకు రెండు స్థానాలుఘనంగా లభించాయని చెప్పవచ్చు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఆర్. నరసింహారెడ్డి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ గజేందర్ సాహిసాక్సేనా, తహసీల్దారు ఓట్ల లెక్కింపు సమయంలో తూప్రాన్‌లోనే వుండి పోలింగ్, ఓట్ల లెక్కింపు వ్యవహారాలను గమనించారు.

తూప్రాన్ మండల కాంగ్రెస్ సంఘం ఎన్నికలలో పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపింది.

నేటి రాత్రి నేటి రాత్రి
ఎ. వి. ఎమ్స్. సాంఘిక చిత్రము.

బిందా (హిందీ)

ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30
ప్రతిరోజు ఉదయం 10-0 నుండి 1-0 గం॥ మరియు ఆటల సమయములలో హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు
స్టేట్ - బారంగాబాద్. దీపక్ - లాతూర్. లక్ష్మి - నాందేడ్.
—కర్నాటక్ ఫిల్మ్స్ లిమిటెడ్ విడుదల.
(Bahar)

8 వ సంయుక్త వారము
ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్:

మాబాబు
(తెలుగు)
తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి.
రాజేశ్వర్ సికింద్రాబాద్. రీగల్ ఖైరతాబాద్.
ఆటలు: 2-45, 6-00 మరియు 9-30 గం॥
రామా - వరంగల్.
—శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.
(Nima)

11 వ మహత్తర వారము
ఆహ్లాదకరమైన సంగీతమయ చిత్రము
ఈగల్ ఫిలిమ్సు: సింగపూర్
తా: పమ్మికపూర్; పద్మిని, మెరియామన్నకె, కె. ఎన్. సింగ్.
రాయల్ హైద్రాబాదు
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
—మహేశ్వర్ పిక్చర్స్ విడుదల.
(Trupix)

9 వ సంయుక్త వారము
ఎస్. పి. పిక్చర్స్: జాలీనోట్
తా॥ దేవానంద్, మధుబాల, హెలెన్, బిపిన్‌గుప్త, ఓంప్రకాష్.
సంగీతం:- ఒ. పి. నయ్యర్ దర్శకత్వం:- శక్తిసామంత్
దిల్‌షాద్ హైద్రాబాద్ మినర్వా సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-15 మరియు 9-30.
—రూపం పిక్చర్స్ విడుదల.
(Trupix)

4వ వారము
రూప్‌కళా పిక్చర్స్:
శ్రీమాన్ సత్యవాది
తా: రాజ్‌కపూర్, షకీల్,
సంగీతం: దత్తారామ్
జమ్‌జుమ్ హైద్రాబాద్.
నేడు 3 ఆటలు:
3-30, 6-30, 9-30 గం॥
మరియు విజయలక్ష్మి టాకీస్ హన్మకొండ
—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

12వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్సువారి:
కనకదుర్గ పూజా మహిమ
తీరందాజ్ కరీంనగర్. సెలెక్టు బొల్లారం.
మరియు
ప్రభాత్ నిజామాబాద్. కృష్ణాటాకీస్ సూర్యాపేట.
పూర్ణా రిలీజ్.
(Nima)

10 వ సంయుక్త వారము
నేటి నుండి:
సాయిటాకీస్ బొల్లారం
అంజలి పిక్చర్స్
ఋణానుబంధం
రహత్ మహల్ ముషీరాబాద్.
కమల్ హైద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియుమార్కండేయ- వరంగల్
మోహన్- నిజామాబాద్
—ఈస్టుఇండియా విడుదల.
Trupix.

15 వ సంయుక్త వారము
రిపబ్లిక్ ఫిలిమ్ కార్పొరేషన్ వారి
కోహినూర్
తా॥ దిలీప్‌కుమార్, మీనాకుమారి,
అశోక్ హైద్రాబాద్
అజంతా సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-45 గం॥
మరియు నేటి నుండి:
రమేష్- నిజామాబాద్
భగవాన్‌దాస్ లక్ష్మీచంద్ రిలీజ్
(Trupix)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిధానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైద్రాబాదు ప్రధాన కార్యస్థానము గాగల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించ బడుదురు.

వ. నెం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంటు బాండ్ వ్రాయు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావతు	పని పూర్తిచేయవలసిన కాలపరిమితి	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1.	మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్చర్లా- ఫరహాబాద్ రోడ్డుపై మైలు 41/8 లో కాజువే (Causeway) నిర్మాణము.	పూర్తి కంట్రాక్టు	రూ. 3,878/-	రూ. 3,878/-	12 నెలలు	రూ. 22-44	10-2-1961	1-2-61 నుండి 8-2-61
2.	హైద్రాబాద్ జిల్లా, తాండూరు తాలూకాలో జుట్టుపల్లి ప్రాజెక్టు కుడివైపు నీటి కాలువ నిర్మాణము.	,,	రూ. 2,500/-	రూ. 2,500/-	12 నెలలు	రూ. 20-40	10-2-1961	,,
3.	హైద్రాబాద్ జిల్లా తాండూరు తాలూకాలో జుట్టుపల్లి ప్రాజెక్టు కట్టయొక్క మిగతాపని నిర్మాణము (Gorge portion from ch. 19 to 23).	,,	రూ. 10,500/-	రూ. 10,500/-	12 నెలలు	రూ. 41-80	,,	,,
4.	మహబూబునగర్ జిల్లాలో మఖ్తల్ నారాయణపేట రోడ్డుపై మైలు 10/1 లో వంతెన (Bridge) నిర్మాణము.	,,	రూ. 2,750/-	రూ. 2,750/-	12 నెలలు	రూ. 21-42	15-2-1961	3-2-61 నుండి 11-2-61

ప్లానులు స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకముపన్నుతో సహా రొక్కంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు పరోజున నా ఉదయం 10-00 గంటల నుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

మహమ్మద్ ఉస్మాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి., మెదక్‌సర్కిల్, హెడ్‌క్వార్టర్ హైద్రాబాద్.

మెసర్స్ కల్వసూర్యనారాయణ
కమీషన్ ఏజంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్ గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జనవరి 12

(క్వింటల్ ధరలు)

వానకరాంలు	51-00 53-00
గర్కలు	42-00 46-00
పాలకుర్లు	50-00 52-00
24 నంబర్లు	63-40 66-00
బంగారుతీగెలు	61-50 63-00
గుజ్జలు	52-00 54-00
గొట్టెబియ్యం	42-00 45-00
కుసుమబియ్యం	58-50 59-00
దొడ్డిబియ్యం	49-00 50-50
నెంబర్లు కొ.	52-00 55-00
సాంబర్లు	62-00 66-00
కొత్తసాంబర్లు	55-00 59-00
మాకలు	30-00 33-00
వరంగల్ సాం. పా.	71-50 72-00
బన్సిగోధుమలు	58-00 61-00
కుస్మలు	65-00 66-00
కందులు పెద్దవి	40-00 43-00
కందులు చిన్నవి	84-00 88-00
మినుములు	44-00 48-50
సెనగలు	47-00 52-50
తెల్లం కొ.	81-00 48 00
పెసళ్ళు కొ.	47-00 52-50
తెల్లజొన్నలు	42-00 46-00
పచ్చజొన్నలు	80-00 84.25
మిరపకాయలు	100-00 160-00
పసుపు	97-00 104.25
ఉల్లిగడ్డ కొ.	21-00 26.25
చింతపండు కొ.	50-00 90-00
నల్ల వులువలు	80-00 81-00
తెల్లనువ్వులు	130-00 148-00
నల్లలు	40-00 41-00
పెద్ద కందిపప్పు	59-50 60-00
చిన్న కందిపప్పు	50-00 51-00
సెనగపప్పు	61-00 62-25
పెసరపప్పు	64-00 65-00
మినుపపప్పు	63-00 65-00
ఆముదాలు	63-23 65-00
లంకపిండి	42-00 42-90
ఇలాతిదాన చి॥ కి	75-00 79-90
యెర్రనువ్వులు	122-00 129-00
యెర్ర కొబ్బర్లు	49-75 50-50
అల్లం	
యెల్లిగడ్డ	80-00 55-00
పల్కునూనె	197.25
ధనియాలు	71 00 97-00
పల్లికాయలు	68-00 768-00
శర్కరతిగోదుమలు	
లంకపప్పులు	89-00
యెర్రగోధుమలు	42-00 46-00
పత్తిగింజలు	34-83 35-72

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

నేడే చూడండి!
శ్రీ లక్ష్మీ టాకీస్
★
జగత్ టాకీస్
సైదాబాదు.
ఆటలు: 2-45, 6-00, 9-30.
(Nima)

నేడే చూడండి:
శ్రీ ప్రొడక్షన్స్:
శాంతి నివాసం
తా: నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి.
నూర్ మహల్
అంబర్ పేట
ఆటలు: 3-15, 6-30, 9-30
(Nima)

పండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులు గారి-చంద్రయ్య సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890.

హైదరాబాద్, జనవరి 12

బంగారం	157-00
అశోక్ చిపులు	137-25
సవరన్	90-50
వెండి తు 100	231-00
చిల్లర తు॥ కి	2-34

సంక్రాంతికి ప్రత్యేకాకర్షణ!
రేపు 10-30 గం॥ గొప్ప విడుదల.
ఎన్. ఎ. టి. వారి:
సీతారామ కళ్యాణం
(తెలుగు)
తా: ఎన్. టి. రామారావు, కాంతారావు, సరోజాదేవి, గుమ్మడి, హర్నాథ్, నాగయ్య.
నిర్మాత: ఎన్. త్రివిక్రమరావు.
కమల్ హైదరాబాదు.
శని, ఆది 4 ఆటలు: 10-30, 2-00, 5-45, 9-30 గం॥
తదుపరిమార్పు: రాజేశ్వర్ సికింద్రాబాదు.
విడుదలగుచున్న కేంద్రములు:
రాజరాజేశ్వరి వరంగల్. సుందర్ ఖమ్మం. హనుమాన్ రాయచూర్.
తదుపరి మార్పు: అశోక్-నిజామాబాదు.
(Trupix) — ఈస్టుఇండియా విడుదల.

లేఖావళి

స్కూలర్ షిప్పుల మంజూరు చేయడం, చెక్కులు పంపడం వెంటనే జరగాలి

ఆర్యా!

కాలేజీలలో చదివే హరిజన వెనుకబడిన విద్యార్థులకు, మెడికల్, ఇంజనీరింగు, ఇండస్ట్రియల్ మొదలయిన సంస్థలకు చెందిన విద్యార్థుల స్కాలర్ షిప్పుల విషయములో, స్కాలర్ షిప్పులు మంజూరు అయినట్లు ఆయా సంస్థలకు తెలియపర్చినప్పటికీ ఇంతవరకు చెక్కులు పంపకపోవడంవలన ఆవిద్యార్థులు పరీక్షఫీజులు మొదలైనవి చెల్లించడములో అనేక యిబ్బందులకు గురిఅవుతున్నారు. కొంతమంది అధిక వడ్డీలకు అప్పులుతెచ్చి చెల్లించవలసి వస్తూంది. కొంతమంది విద్యార్థుల స్కాలర్ షిప్పులు గ్రాంటు అయినప్పటికీ గ్రాంటుఅయినటు ఆయా సంస్థలకు తెలియపర్చలేదని తెలుస్తూవుంది.

అందుచేత ప్రభుత్వవారు ఇంతవరకు గ్రాంటుచేయకుండావున్న స్కాలర్ షిప్పులను వెంటనే గ్రాంటుచేసి ఆయా సంస్థలకు తెలియపర్చాలని, గ్రాంటు చేయబడినవాటికి వెంటనే చెక్కులు పంపించి సకాలములో ఆవిద్యార్థులకు సహాయపడాలని కోరుచున్నాను.

11-1-61 కడలి | ఇట్లు గంజినాగేశ్వరరావు ఎం. ఎల్. ఏ.

తహసీల్ కార్యాలయ ఉద్యోగుల స్థిరత్వము గ్రామీణ ప్రజల ఇబ్బంది

మహబూబ్‌నగర్, జన 12

మహబూబునగర స్థానికములోగల తహశీల్ కార్యాలయములో కొన్ని విభాగములలోగల ఉద్యోగులు ఇంచుమించువారి ఉద్యోగప్రారంభం నుండి కూడా తహబాదిలా కాక కార్యాలయములో స్థిరత్వము ఏర్పడుటవలన ఈ ఉద్యోగులవలన తాలూకాలోని గ్రామీణప్రజలకు ఈ ఉద్యోగుల విభాగాలలోగల వ్యవహారాలకయి చాలా ఇబ్బంది పడుచున్నట్లు తెలిసినది. పదిపదిహేను సంవత్సరాల నుండి ఈ ఉద్యోగులకు ఏ విధమయిన స్థానచలనము లేకపోవుటవలన అధికారులకు కూడా భయపడక తమ ఇష్టానుసారము కార్యకలాపాలను కొనసాగించు చున్నారట. ఇందులో ఉర్దూ మాతృభాషగల వారు అధికముగా నున్నందున మతపాక్షిక దృక్పథముతో వ్యవహారాలు మితిమీరుచుండుటవలన తాలూకాలోని ప్రజలకు ఇబ్బంది కలుగుచున్నది. వీరివ్యవహారాలను చూస్తూకూడా పై అధికారులు వీరికి స్థానచలనము కలిగించకపోవుట చాలా శోచనీయమని ఇచ్చటభావింపబడుచున్నది. తాలూకా కేంద్రకార్యాలయమనబడు తహసీల్ కచేరి చందూలాల్ దర్బారుగా మారినది. స్థానచలనములేని ఈ ఉద్యోగుల కట్టుకోలేక వీరివిషయమై ఒక మెమోరాండమును తయారుచేసి రిపెన్యూ బోర్డువారికి పంపుటకయి తాలూకాలోని కొన్ని గ్రామాలవారు ప్రయత్నించుచున్నారని తెలిసినది.

(మా. వి)

జార్జియా విశ్వవిద్యాలయంలో నీగ్రో విద్యార్థులకు ప్రవేశం

జార్జియా, జన 12

175 సంవత్సరాల పురాతనమైన జార్జియా విశ్వవిద్యాలయములో నీగ్రోజాతికి చెందిన హ్యాల్టన్ హంటర్ (18) అను విద్యార్థిని, హామిల్టన్ హాల్మ్స్ (19) అను విద్యార్థి కళాశాల శుల్కమును చెల్లించి ప్రవేశం తీసికున్నారు. నీగ్రో జాతికి చెందిన మొట మొదటి జార్జియా విశ్వవిద్యాలయ విద్యార్థులు వీరే, ఈ మధ్యనే వీరికి ప్రవేశం కల్పించాలని ఫెడరల్ కోర్టు విశ్వవిద్యాల యాధికారులు నాదేశించినందున వారికి ప్రవేశమివ్వబడినది.

(1 వ పేజి తరువాయి)

భారతదేశమునకు పంచమస్థానం

1959-60లో తమకొలంబో ప్రణాళికా భాగస్వాములకు శిక్షణ సౌకర్యాలు కల్పించిన 11 దేశాలలో ఇండియాది అయిదవ స్థానం. మొదటి నాలుగుస్థానాలూ వరుసగా యునైటెడు స్టేట్సు యునైటెడు కింగ్‌డం, కెనడా, ఆస్ట్రేలియాలవి,

కొలంబో ప్రణాళిక క్రింద భారతదేశం రెండు విధాలుగా సహాయం చేసింది. ఒకటి పెట్టుబడి పెట్టడం, రెండవది: సాంకేతిక సహాయం చేయడం 1959-60లో భారతదేశం నేపాలుకు రు. 18 కోట్ల విలువైన పెట్టుబడిసహాయం చేసింది.

కొలంబో ప్రణాళికా సంప్రతింపుల సంఘం నవమ వార్షిక(1959-60) నివేదికలో యీ విషయాలున్నాయి. ఈవారే ఆ ప్రకటన విడుదలయింది.

ఈ ప్రణాళిక క్రింద సహాయము చాలావరకూ, కొలంబో ప్రణాళికా ప్రాంతం దక్షిణాసియా, ఆగ్నేయాసియాలలో లేనిసభ్యత్వదేశాలనుండే అందుతోందని ఈ నివేదికలో వుంది. ఆ దేశాలివి: ఆస్ట్రేలియా, కెనడా, జపాను, న్యూజిలాండు, యునైటెడు కింగ్‌డం, యునైటెడు స్టేట్, అయితే కొలంబో ప్రణాళికా ప్రాంతంలోని దేశాలుకూడా పరస్పరం ఇతోధికంగా సహాయం సమకూర్చు కుంటున్నాయి.

గత నవంబరులో టోకియోలో జరిగిన కొలంబో ప్రణాళికా సంప్రతింపుల సంఘం 12వ సమావేశంలో ఈ నివేదికకు తుదిమెరుగులు దిద్దారు. ఈ ప్రణాళిక క్రింద 1959 జూన్ నెలాఖరువరకూ అందిన మొత్తం విదేశ సహాయం సుమారు 800 కోట్లడాలర్లు (285.7 కోట్ల పౌనులు) 1959-60లో ఆ సహాయం విలువ సుమారు 175 కోట్ల డాలర్లు, (62 5 కోట్ల పౌనులు), దక్షిణాసియా ఆగ్నేయాసియా దేశాల అభివృద్ధి వ్యయం1957-58లో127.24కోట్లపౌనులకూ, 1959-60తో 130.98 కోట్ల పౌనులకూ హెచ్చింది. 1960-61లో అంచనావేసిన పెట్టుబడి 154.68 కోట్ల పౌనులు

కొలంబో ప్రణాళిక ప్రారంభము నుంచి ఆస్ట్రేలియా కొలంబో ప్రణాళికా దేశాలకు మొత్తము 8.516కోట్ల ఆస్ట్రేలియా పౌనుల సహాయంచేసింది. 1959-60లో ఆస్ట్రేలియాకు ఇందుకయిన ఖర్చు 44.4లక్షల ఆస్ట్రేలియా పౌనులు.

కొలంబో ప్రణాళిక ప్రారంభము నుంచి 1959-60 ఆర్థిక సంవత్సరము ఆఖరువరకూ కెనడా పెట్టుబడి సహాయమయితేనేం, సాంకేతిక సహాయమయితేనేం మొత్తం 23.12 కోట్ల డాలర్లు ఇచ్చింది. 1960-61లో మరో 5కోట్ల డాలర్లను కెనడా పార్లమెంటు కేటాయించింది.

1954-55 నుంచి 1960-61 వరకూ సాంకేతిక సహకార కార్యక్రమాల క్రింద కొలంబో ప్రణాళికా ప్రాంతానికి జపాను దేశం మొత్తం 104.8 కోట్ల పౌనులు కేటాయించింది. అందులో 88 కోట్లకు పైబడిన పౌన్లను 1961తో ఆఖరయిన ఆర్థిక సంవత్సరంలో కేటాయించింది.

1960 మార్చిఆఖరువరకూ, న్యూజిలాండు ఈ ప్రణాళిక క్రింద 98.15 లక్షల పౌనులు కేటాయించింది. 1960-61లో మరో 10 లక్షల పౌనులు కేటాయించింది.

1951 నుంచి 1960 జూన్ 30 వరకూ దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాల అభివృద్ధికి యునైటెడు కింగ్‌డమ్ ప్రభుత్వం మొత్తం 17.07 కోట్ల పౌనుల సహాయం చేస్తానని ప్రకటించింది అదేకాలంలో 14.69 కోట్ల పౌనులను పంపిణీ చేసింది.

కొలంబో ప్రణాళికా దేశాలకు యునైటెడుస్టేట్ ప్రభుత్వం 1960లో దాదాపు 153.8 కోట్లడాలర్ల సహాయం ప్రకటించింది.

ప్రపంచ బ్యాంకుకూడా కొలంబో ప్రణాళిక దేశాలకు 1959-60లో 8న్నర కోట్ల డాలర్లవి ఎయిన అప్పులు మంజూరు చేసింది. అయితే ఇది కొలంబో ప్రణాళిక క్రిందికి రాదు. ప్రపంచబ్యాంకు మంజూరు చేసిన 49 ఋణాలలోనూ 24 ఋణాలు భారతదేశానికిమంజూరయ్యాయి. అమొత్తం 56 2 కోట్ల పౌనులు

తెలుగు పుస్తకాల భోగట్టా: గ్రంథ ప్రకాశకులకు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 12

కేంద్ర ప్రభుత్వం వారి సహాయముతో త్వరలో ప్రచురించనున్న "ఆంధ్ర వాఙ్మయ సంగ్రహ సూచిక" [ఉపయుక్త తెలుగు గ్రంథముల పట్టిక]లో చేర్చుటకు తెలుగు భాషలోని వివిధ శాఖలకు చెందిన సర్వజనోపయోగమగు పుస్తకం పేరు, గ్రంథకర్త, విషయము, ప్రకాశకుడు ప్రాప్తిస్థానము, ముద్రణ సంఖ్య, తేది, సైజు (సెంటి మీటర్లలో), పుటలు, కాగితము, బైండు, వెల, ఇతర వివరములు గ్రంథకర్తతోపాటు అనువాదకుడు, సంకలన కర్త, సంపాదకుడు, వ్యాఖ్యాత, పీఠికా కర్తల వివరాలు కూడ వ్రాసి పంపవలెనని, తెలుగులో వెలువడిన ముఖ్య గ్రంథముల వివరములను వీలైనవరకు దీనిలో చేర్చు సంకల్పము ఉన్నది. కనుక గ్రంథకర్తలు, ప్రకాశకులు తమ తమ గ్రంథాల వివరాలను జనవరి 15 వ తేదీ లోపల వ్రాసి పంపి, ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి పాతూరి నాగభూషణం ఒకవిజ్ఞప్తిలోకోరారు.

మెదకుజిల్లా పాఠశాలల వార్షిక క్రీడోత్సవాలు

జహీరాబాదు, జన 12

మెదక్‌జిల్లా పాఠశాలల వార్షిక క్రీడోత్సవాలు జనవరి27,28,29 తేదీలలో ఘనట నిర్వహింప బడగలవు.

మెదకుజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. నరసింహారెడ్డి అధ్యక్షతన ఒక నిర్వాహక సంఘము ఉత్సవాల ఏర్పాట్లకయి పనిచేయుచున్నది. ఉత్సవాల చివరిరోజు ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి బహుమతులను పంచగలరు.

"సైగల్ డే" సంగీత పోటీ

జనవరి14న సాయంత్రం 8-30గంటలకు గాంధి భవన్‌లో నిర్వహింపబడును. పోటీలో నెగ్గినవారికి పురపాలకసంఘాధ్యక్షులు శ్రీ వేద ప్రకాశ్ దుసాజ్ బహుమతి ప్రదానం చేస్తారు.

ఈ పోటీలో ఉత్తమ గాయకుడుగా నెగ్గినవారికి "గోల్ డన్ వాయిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" అను బిరుదు యివ్వబడును. ఈ కార్యక్రమమును ఏర్పాటు చేసిన "ఫ్యూ" నాట్య సంఘం ఉత్సవమును విజయవంతముగా నిర్వహించుటకు తగు సన్నాహాలు చేయుచున్నది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు జనవ 12

ప్రారంభం	32-05
ముగింపు	32-00

సమీక్షాకాలంలో కొలంబో ప్రణాళికా ప్రాంతంలో ప్రగతి కొనసాగే వాతావరణం వుందని యీ నివేదిక పేర్కొన్నది. సరుకు ఎగుమతులు పెరిగాయి. ముడి పదార్థాల ధరలు హెచ్చాయి.

ఈ ప్రాంతం మొత్తంమీద 1959-60లో 1956-59లో కన్న ఆహార ధాన్యాల ఉత్పత్తి హెచ్చింది. ఇండియా మలయా సమాఖ్యవంటి దేశాలలో ముడిఇనుము ఉత్పత్తి హెచ్చింది. ఇండియాపాకిస్తాన్, ఇండో నీషియాలలో బొగ్గుఉత్పత్తి పెరిగింది.

1959-60లో ఈ ప్రాంతములో పారిశ్రామికోత్పత్తి చాలా త్వరిత గతిని పెంపొందింది నిమెంటు ఉత్పత్తి విద్యుదుత్పత్తి గణనీయంగా హెచ్చాయి. 1959-60లో భారత దేశంలో పారిశ్రామికోత్పత్తి 11 శాతం పెరిగింది. విద్యుదుత్పత్తి 10 శాతం పెరిగింది.

అన్నిదేశాల లోనూ పెట్టుబడి ఉత్పత్తి పెరిగినా ఆదాయపు స్థాయి తలసరి ఆదాయం ఇంకా తక్కువగానే వున్నాయనీ. ఇది ఆశ్చర్యకరంగా గానీ, నిరుత్సాహ కరంగా గానీ లేదనీ. ఆర్థికాభివృద్ధి సాధనకు అడ్డతొలవలు లేవని యీ నివేదిక పేర్కొన్నది.

నారీసుధార్ సొసైటీ వార్షికోత్సవం

ప్రముఖుల ప్రసంగాలు

హైదరాబాదు, జన 12

పతితలైన స్త్రీల పట్ల పురుషులు తమ వైఖరిని మార్చుకొని సానుభూతి ప్రకటించటం జరగుతోందని గత శనివారం జరిగిన స్థానిక నారీ సుధార్ సొసైటీ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అస్రా ముకర్రంజా రాకుమారి పేర్కొన్నారు. పతితలుగా మారిన దురదృష్టవతుల విషయంలో ఉపేక్షించటం జరిగిందని వారావిధంగాతయారు కావడం పరిస్థితుల ప్రభావమేకాని మరొకటి కాదని ఆమెపేర్కొంటూ నవీనయుగంలో యిలాంటి మహిళలు బాగా జీవయాత్ర చేసేందుకు అనువుగా ఉపాధికల్పించాలని రాకుమారి సూచించారు. రాష్ట్ర గవర్నర్ సతీమణి శ్రీమతి లలితా సచార్ చేసిన ప్రసంగంలో యీ సంస్థ ఉపయోగకరమైన కృషిని చేస్తున్నదని, పతితలుగా మారిన స్త్రీలలో చాలమంది వివాహాలు చేసుకొని గృహస్థ జీవితం గడపడానికి వెళ్ళి పోయారని మిగిలిన వారిలో కొద్దిమందికి గౌరవప్రదమైన ఉద్యోగాలు కల్పించవలసి ఉందని అన్నారు. ఈ సంస్థ యి క్కడ యేర్పడి 7 సంవత్సరాలైంది! వ్యభిచార వృత్తికలవాటు పడ్డ పతితలను యీ వ్యాపారం సాగే యిండ్లనుంచి నిర్బంధంగా తీసుకొచ్చి వారికి పునరావాసం కల్పించడానికి తీసుకొనే చర్యలు అనేక యిబ్బందులతో నిండి వున్నవని శ్రీమతి సచార్ వివరించారు ఆమె యింకా వీరి సమస్యల విషయంలో ప్రస్తుతం జరుగుతున్న కృషిని సమీక్షిస్తూ అమూలాగ్రంగా ఉపన్యసించారు.

తర్వాత సొసైటీ వారులు ఆకర్షకమైన వినోద కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యదర్శిని విజ్ఞప్తి

నారీసుధార్ సొసైటీకి ప్రతిసంవత్సరం 12వేలరూపాయలు గ్రాంటు రూపంలో యివ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, సంస్థగౌరవకార్యదర్శిని శ్రీమతి హేమలతాగుప్త జరిగిన వార్షిక సమావేశంలోఅందచేసిననివేదికలో విజ్ఞప్తి చేసింది.

సంస్థలో గతసంవత్సరం 1959-60లో 87మందికిఆశ్రయం కల్పించబడిందని, వారిలో 20మంది విడుదలచేయబడ్డారని, నలుగురు తప్పించుకు పారిపోయారని, విడుదలైన పతితలలో ఒకస్త్రీ వివాహమాడిందని, చెప్పి మిగిలినవారిని వేర్వేరుచోట్లకు పంపటం తటస్థించిందని యీవిధంగాపంపిన వారిలో 12గురిని పోషకులకు స్వాధీనం చేయటం జరిగిందని నివేదికలో ఆమె వివరాలిచ్చారు. ఇంకా సంస్థలో చేరినవారు యింటివని, ప్రార్థన, నేత కుట్టుపనులు నేర్చుకొంటూ తెలుగు, హిందీ, లెక్కలు అభ్యసించి, ఆటపాటలలో పాల్గొనుటకు అవకాశాలు కల్పించబడ్డాయనీ, నూలుతో రు.290 విలువగల గుడ్డను సంస్థలో చేరిన వీరు తయారు చేయగలిగారని యింకా రు. 226లు విలువగలిగిన దుస్తులు వగైరాలను కుట్టుపనిమీద తయారు చేశారని శ్రీమతి గుప్తా పేర్కొని రోటరీలయన్స్ క్లబ్ సంస్థలు యితోధికంగా సంస్థకు తోడ్పడుతాయంటూ వాటికి కృతజ్ఞత లందజేశారు.

శీతల వాయు ప్రవాహం

సూరత్‌లో ఒక స్త్రీ దుర్మరణం

సూరత్, జనవరి 12

గత 2 రోజులనుండి శీతల వాయు ప్రభావమునకు గురియైన సూరత్ నగరములో మంగళవారముర్రాత్రి 80సంవత్సరాల ముదుసలి స్త్రీ ఒకతి చనిపోయింది. నిన్న నగరములో ఉష్ణోగ్రత 11 డిగ్రీసెంటిగ్రేడ్ల వరకు పడిపోయింది.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా

1961 జనవరి 26వ తేదీ ఉదయం 9 గంటలకు సికింద్రాబాదు పెరేడు మైదానంలో పెరేడు జరుగుతుంది. సైనిక, వైమానిక, అగ్నినిర్వాపకదళాల భటులు, సివిల్ పోలీసులు, ఎన్.సి.సి. కేడట్లు పెరేడులో పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గౌరవ వందనం స్వీకరిస్తారు.

రాకపోకలు

విద్య, రవాణాశాఖల మంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు జనవరి 14 న సాయంత్రము 5.15 గం. లకు బయలుదేరి విమానంలో ఢిల్లీ వెడతారు. ఆయన జనవరి 19 న ఉదయం 9-25 గం. లకు తిరిగి హైదరాబాదు చేరుకుంటారు.

ఆరోగ్య, వైద్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు తిరుపతిలో జరుగుదక్షిణ మండల ఆరోగ్యశాఖా మంత్రుల సమావేశానికి హాజరవడానికిగాను జనవరి 14 న విమానములో బయలు దేరి మద్రాసు వెళ్ళి అచ్చటినుంచి తిరుపతి వెళ్ళి18వ తేదీన విమానంలో హైదరాబాదుకు వస్తారు.

ఆహార, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, జనవరి 15 సాయంత్రం 8 గంటలకు బయలుదేరి వరంగల్ జిల్లాలోని ధర్మసాగరము వెళ్ళి అదేరోజు రాత్రి 10-30 గంటలకు హైదరాబాదుకు వస్తారు.

మంత్రి తిరిగి జనవరి 16న ఉదయం 10 గంటలకు బయలుదేరి పిండిప్రోలు, నాగారము, మరిపెడ, కొరివి రాజోలు, మహబూబాబాదు, మండ్ల పల్లిలలో పర్యటిస్తారు. జనవరి 21న ఉదయం 9 గంటలకు హైదరాబాదుకు చేరుకుంటారు.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య జనవరి 16 వ తేదీ రాత్రి 10-15గంటలకు బయలుదేరి కర్నూలు వెడతారు. తరువాత ద్రోణాచలం, వెలగాల్, నర్సూర్, ఆత్మకూర్, వెంకటాపురం, కొత్తపల్లిలలో పర్యటించి జనవరి 21 వ తేదీ ఉదయం 5-11 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

దేవాదాయ, ధర్మాదాయాలు, సహకార శాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి జనవరి 16 వ తేదీ రాత్రి 10-10 గంటలకు బయలుదేరి తాడేపల్లిగూడెం వెడతారు. తరువాత పెనుమత్స, ఏలూరు, మచిలీపట్నం, పెడన, కూచిపూడి, ఘంటసాల, శ్రీకాకుళం, నాగాయలంక, అవనిగడ్డ, విజయవాడలలో పర్యటించి జనవరి 21వ తేదీ ఉదయం 5 60గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఢిల్లీ ప్రయాణం రద్దు చేసుకున్నారు లోగడ ప్రకటించిన కార్యక్రమం ప్రకారం ఆయన యీ నెల 12 వ తేదీన ఢిల్లీకి బయలుదేరారు.

మూడవ ప్రణాళికలో సహకార ఉద్యమం

70 శాతం వ్యవసాయ దారులకు ప్రయోజనం

కొత్త ఢిల్లీ, జనవరి 12

మూడవ ప్రణాళికాంతానికి వ్యవసాయ ప్రజలలో దాదాపు 70 శాతం సహకార సంస్థల పరిధిలోనికి రాగలదని కేంద్ర సమాజాభివృద్ధి మరియు సమాచార మంత్రాగం సిద్ధంచేసిన వివరాల వల్ల తెలుస్తున్నది. ఈ శాఖలకు మూడవ ప్రణాళికలో కేటాయించబడినరు 400 కోట్లలో సహకార శాఖకు రు. 80 కోట్లు వినియోగించబడగలవు. ఈ డబ్బువల్ల క్రొత్త సహకార సంఘాలకు ఆర్థికసహాయం అందజేయడమవుతుంది.

కెంగ్‌టుంగ్ ప్రాంతం తిరిగి చైనా సేనల వశం

రంగూన్, జనవరి 12

బర్మా సేనలు కెంగ్‌టుంగ్ రాష్ట్రంలోకి చొచ్చుకొని వచ్చి ఆక్రమించిన ప్రాంతాలను చైనా జాతీయ సైనికదళాలు తిరిగి వారినుంచి స్వాధీనం చేసుకొని, మరల బర్మాసైనికులు ప్రవేశించ కుండా జాగ్రత్త చర్యలు తీసుకొంటున్నాయి.

.....

అఖిలభారత చేర్డ్ యూనియన్ కాంగ్రెస్

కోయంబత్తూరు, జన 12

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు ఎస్. ఎస్. మిరాజ్‌కర్ అధ్యక్షునిగాను ఎస్. ఎ. డాంగె ఎం. పి. ప్రధాన కార్యదర్శిగాను తిరిగి ఎన్నికైనారు.

రమణక్కపేట పంచాయతీ రద్దు

హైదరాబాద్, జన 12

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం తాలూకాలోని రమణక్కపేట పంచాయతీని 1961 జనవరి 16 వ తేదీనుంచి రద్దుచేసి, తిరిగి 1961 ఏప్రిల్ 1 వ తేదీన పునర్నిర్మించడానికి స్థానిక పరిపాలనాశాఖ డైరెక్టరు ఉత్తర్వు చేశారు.

గోపాల్ వినాయక్ గాడ్సే

న్యూఢిల్లీ, జన 12

గాంధీజీహత్యకేసులో అజన్మకారాగారవాసశిక్ష అనుభవిస్తున్న గోపాల్ వినాయక్ గాడ్సే పెట్టుకున్న హెబియస్ కార్పస్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు నేడు కొట్టివేసింది.

నగర వార్త

"కాళిదాస్" గోష్ఠి

ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆర్ట్సు, కామర్స్ కళాశాల ఆధ్వర్యమున "కాళిదాస్ గోష్ఠి" జరిగినది. గోష్ఠికి సంస్కృత శాఖాధ్యక్షులు డా॥ ఏ. శర్మ అధ్యక్షత వహించారు. కుమారి కమల ఎమ్. ఏ. (ద్వితీయ) "మేఘదూత్" ను గూర్చి ఉపన్యసించినది. ఎమ్. ఏ. (ద్వితీయ)కు చెందిన యింకొక విద్యార్థి శ్రీ బి. జి. శుక్లా ఋతుసంహార కావ్యమును గూర్చి మాట్లాడారు. ఋతుసంహార కావ్య ఉపన్యాసమునకు శ్రీ చెలమచర్ల రంగాచార్యులు అధ్యక్షత వహించారు. కుమార సంభవమునుగూర్చి కూడయీగోష్ఠిలో ఉపన్యసించబడినది.

జనవరి 26న జీతంనష్టంలేకుండా సెలవు

ప్రతిసంవత్సరం, పారిశ్రామిక సంస్థలలో పనిచేసే కార్మికులకు, జనవరి 26వ తేదీన జీతంనష్టంలేకుండా సెలవు ఇచ్చి, వారు రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనడానికి అవకాశము కల్పించబడుతున్నది.

ఈ సంవత్సరం కూడా ఇదే విధంగా జనవరి 26వ తేదీన జీతంనష్టము లేకుండా సెలవు ప్రకటించవలసిందిగా పారిశ్రామిక సంస్థల అధికార్లకు ప్రభుత్వం తాకీదులు పంపించింది. ఇతర పారిశ్రామిక సంస్థల యజమానులుకూడా యీ జాతీయ దినోత్సవం సందర్భంగా తమవద్ద పనిచేసే కార్మికులకు జీతంతో సహా సెలవు ప్రకటించగలరని ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఈ జాతీయ దినోత్సవానికి గల ప్రాముఖ్యముదృష్ట్యా, అనేక మంది పారిశ్రామిక సంస్థలవారు జనవరి 26వ తేదీని సాధారణ సెలవుదినముగా పరిణించి ఉంటారని ప్రభుత్వము భావిస్తున్నది. అయితే ఆ విధంగా చేయని వారు ఇప్పుడయినా దీనిని జీతంనష్టం లేని అదనపు సెలవుదినంగా ప్రకటించగలరని ప్రభుత్వంవిశ్వసిస్తున్నది.

ఉత్సాహాన్ని ఉద్దీపింపచేసే మకర సంక్రాంతి

హైకోర్టు సాంస్కృతిక సమితి సమావేశంలో దాశరథి ప్రసంగం

హైదరాబాదు, జనవరి 12

"తెలుగువారి అన్ని పండుగల్లోకి సంక్రాంతికి ప్రత్యేకమైన విశిష్టత ప్రాధాన్యం ఉన్నది. ఇది అచ్చంగా తెలుగు పండుగ. ముఖ్యంగా పల్లెల పండుగ. పంటలు చేతికివచ్చి రైతులు ధాన్య లక్ష్మితో తులతూగుతూ ప్రతి ఇల్లు ఆనందోత్సాహాలతో కళకళ లాడుతుంది", అని ఈ సాయంత్రం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు సాంస్కృతికసమితి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ దాశరథి వివరించారు.

పండుగలు వాని ప్రాధాన్యాన్ని ప్రతిఒక్కరు తెలుసుకోవడం అవసరమని ఇవి మన తరతరాల సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలని క్రొత్త బట్టవేసుకొని పిండివంటలతో, ప్రభుత్వం ఇచ్చిన సెలవువల్ల ఇంట్లో కుటుంబంతో సుఖంగా కాలం గడుపడమే వీనివల్లకలుగే ప్రయోజనమని తలచరాదని శ్రీ దాశరథి అన్నారు. "సంక్రాంతి ఇతర పండుగలదలె గాక క్రొత్తదనాన్ని ఉత్సాహాన్ని ఇస్తుంది. సర్వశుభంకరుడయిన సూర్యుడు ధనుస్సులోంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు సంక్రాంతినాడు. అందుకే దీనిని మకరసంక్రాంతి అని అంటారు. ఇంకొక విశేషం ఏమనగా దక్షిణాయనం ముగిసి ఉత్తరాయణ శుభకాలం ప్రారంభ మవుతుంది ఈరోజు." అని వివరించారు.

పల్లెల్లో ప్రతిఇంటిముందు ముగ్గులు రకరకాలవి ఈ ధనుర్మాస కాలంలో వెలుస్తాయని పట్టణాల్లో ఇంటికివాకిలే ఉండదని రోడ్డుపై ముగ్గులు వేయాల్సిందేనన్నారు. ఉండేస్థలమా ఏమేడల్లోపై అంతస్తుల్లోనో, కావున పల్లెవారు సంక్రాంతి శోభను అనుభవించినంతగా పట్టణ వాసులు అనుభవించలేరని ఎప్పుడూ బస్సులరొద విరామంలేని జీవితంతప్ప మాధుర్యం ఉండదని చెప్పారు. డబ్బును పొదుపు చేసుకున్నట్లే జీవితాన్ని ఆరోగ్యాన్ని పొడిగించుకోవచ్చని మంచి పనుల వల్ల కీర్తిని ఆర్జించవచ్చని అన్నారు. తొలుత సమితి కార్యదర్శి శ్రీ శంకరమంచి సత్యం సమావేశానికి అధ్యక్షత వహించి